


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి


శనివారం, 10 మే 2025

పేజీలు 12


## గత పాలకుల నిర్లక్ష్యంతో

# హంద్రీనీవా పనులు ఆగిపోయాయి

సీఎం చంద్రబాబు నాయుడు



జూలై 10న హంద్రీనీవా నీరు విడుదల

పేజీ 4

రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

పనుల పూర్తికి రూ. 3,873 కోట్లు ఖర్చు చేస్తున్నాం





జెసి ప్రభాకరుడి

# విన్నపం ఎప్పుడూ వినూత్నమే..

**అనంత జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి కి వెండి పళ్లెంతో సాగునీరు ఇవ్వాలని విజ్ఞప్తి...**

**ఆకర్షణీయంగా.. అంతకుమించి చర్చనీయాంశంగా మారిన వెండి పళ్లెం వినతి పత్రం..**

**అనంతపురం పట్ల.. జెసి సోదరుల పట్ల తనకెప్పుడూ అభిమానం ఉందని సీఎం చంద్రబాబు ఉద్ఘాటన..**

**సీఎంకు ఘన స్వాగతం పలుకుతూ శాలువాతో సన్మానించిన జెసి అస్మిత్ రెడ్డి**

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఏ పని చేసినా అందులో ఓ ప్రత్యేకత ఉంటుంది. తాజాగా

మిగతా 4లో



భారత దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన

# అమర వీరుడు మురళీ నాయక్

మీ కుమారుడి వీరమరణం దేశానికి గర్వకారణం...

**తల్లిదండ్రులను ఓదార్చి వీరజవాన్‌కు నివాళులర్పించిన.. జిల్లా ఎస్పీ వి రత్న**

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: భారత దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన మురళీ నాయక్ వీరమరణం... యావత్ దేశానికి గర్వకారణమని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న అన్నారు. భారత్-పాక్ యుద్ధంలో సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం

మిగతా 4లో

## జాతి సేవలో జవాన్ మురళీ

# వీర మరణం



వీర జవాన్ మురళీ కుటుంబానికి అండగా ఉంటాం... సీఎం చంద్రబాబు

**ఫోన్‌లో జవాన్ మురళి తల్లీ తండ్రులను పరామర్శించిన రాష్ట్ర ముఖ్యమంత్రి**

**జవాన్ తల్లిదండ్రులకు ఓదార్చిన మంత్రి సవితమ్మ**

**కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న మురళీ బంధువులు**

భావోద్వేగానికి గురైన కంట తడిపెట్టిన మంత్రి సవిత

**సొంతంగా రూ.5 లక్షల చెప్పను అందించిన మంత్రి సవితమ్మ**

**గోరంట్లలో మురళీ నాయక్ విగ్రహం ఏర్పాటు చేస్తాం**

**పాకిస్తాన్ తో జరుగుతున్న ధర్మయుద్ధంలో మనదే గెలుపు**

గోరంట్ల మేజర్ న్యూస్ : ఉగ్రవాదులు మట్టు పెట్టాలన్న లక్ష్యంతో చేపట్టిన ఆపరేషన్ సింధూర్ లో భాగంగా పాకిస్తాన్‌తో జరుగుతున్న యుద్ధంలో గోరంట్ల మండలం కల్లితాండ గ్రామానికి చెందిన వీర జవాన్ మురళీ నాయక్ వీర మరణం పొందడం జరిగింది. ముఖ్యం మంత్రి చంద్రబాబు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత విచారం వ్యక్తం చేశారు.

మిగతా 3లో



సైనికుడు మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోవడం

# బాధాకరం..

జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** సరిహద్దుల్లో మురళీ నాయిక్ ప్రదర్శించిన ధైర్య సాహసాలు దేశానికే కాక రాష్ట్ర ప్రజలందరికీ స్ఫూర్తిదాయకం అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. శుక్రవారం శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వీర జవాన్ మురళీ నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ విజయసారధిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. దేశ రక్షణలో భాగంగా జరిగిన పోరాటంలో రాష్ట్రానికి చెందిన వీరజవాన్ మురళీ నాయక్ వీరమరణం పొందారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, మురళీ నాయిక్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.దేశం కోసం తన ప్రాణాలను అర్పించిన యువ జవాను మురళీనాయక్

మిగతా 2లో

## సైనికుడు మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోవడం బాధాకరం..

▸▸ మొదటి పేజీ తరువాయి

పేరు చరిత్ర పుటల్లో చిరస్మరణీయమైనదిగా నిలిచిపోతుందన్నారు. దేశ రక్షణలో ఆయన చూపిన ధైర్యసాహసాలు, పోరాట పటిమకు యావత్ దేశం గర్విస్తోంది తెలిపారు. కొంత సమయం మౌనం పాటించారు.

## మహిళ రైతులకి టార్పలెన్స్ పంపిణీ



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ కేంద్రంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం నాడు పలువురు మహిళా రైతులకు టార్పలెన్స్ పంపిణీ చేశారు. షెడ్యూల్ కులాల ప్రణాళికలో భాగంగా షెడ్యూల్ కులాల రైతులకు రైతు మహిళలకు టార్పలెన్సు ఇవ్వడం జరిగినది. జాతీయ రాష్ట్రీయ ప్రభుత్వ సేవలను వ్యవసాయ మరియు అనుబంధ రంగాల అభివృద్ధికి మెరుగైన సేవలు సహకారాన్ని లబ్ధిదారులకు అందజేయాలని విస్తరణ సంచాలకుల వారు డాక్టర్ జి శివ నారాయణ కే వి కే కళ్యాణదుర్గం శాస్త్రవేత్తలకు సూచించారు.

## చిన్న ముష్టూర్ అంగన్వాడీ కేంద్రంలో కిశోరి వికాసం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** బాలవివాహాలు చట్టరీత్యా నేరమని, బాలికలు పెళ్లిళ్ల జోలికి వెళ్లకుండా బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సహాయ సిడిపిఓ ఎల్లమ్మ సూచించారు. ఉరవకొండ ప్రాజెక్టు పరిధిలోని చిన్న ముష్టూర్ అంగన్వాడీ కేంద్రంలో వేసవి సెలవుల్లో బాలికలకు కిశోరి వికాసం పేరుతో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సహాయ సిడిపిఓ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో 15 నుంచి 18 వయసు లోపు బాలికలకు బాల్య వివాహాలు, పునరుత్పత్తి ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు. నిర్దేశిత వయసులోపు పెళ్లిళ్లు జరిగితే ఎదుర్కొనే అవరోధాలను బాలికలకు వివరించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పౌష్టికాహారం, ఐరన్, ప్రోటీన్,సి విటమిన్ సమృద్ధిగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలని తెలిపారు. నిర్దేశిత వయసులోపే వివాహాలు చేసుకుంటే బాలికలు చిన్న వయసులో గర్భం దాల్చి అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటారని సూచించారు. బాల్య వివాహాల నిరోధక చట్టంపై దిశా నిర్దేశం చేశారు. బాల్య వివాహాలు నియంత్రించడం మన అందరి బాధ్యతగా భావించాలని, ఎక్కడ బాల్య వివాహాలు జరిగినా చైల్డ్ హెల్ప్ లైన్ 1098, 100, 112 ఫోన్లకు సమాచారం అందజేయాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ ఎన్. విజయ కుమారి, సచివాలయ మహిళ సంరక్షణ కార్యదర్శి స్వాతి, ఏఎన్ఎం హేమలత, అంగన్వాడీ టీచర్లు, సహాయకులు పాల్గొన్నారు.

## మాతృభూమి కోసం ప్రాణాలను అర్పించిన వీర జవాన్ మురళి నాయక్ త్యాగాన్ని దేశం ఎన్నటికీ మరవదు...

### ఉమ్మడి అనంతపురం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు టిసి వరుణ్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లా గోరంట్ల మండలం పూడగుండ్ల తండాకు చెందిన మురళి నాయక్ ఆపరేషన్ సింధూర్ లో భాగంగా మాతృభూమి కోసం ప్రాణాలను అర్పించిన త్యాగాన్ని దేశం ఎన్నటికీ మరవదని జనసేన జిల్లా అధ్యక్షులు టి సి వరుణ్ అన్నారు. భారతదేశ సరిహద్దుల్లో పాకిస్తాన్ సైనిక తూటాలకు ప్రాణాలను కోల్పోయిన మురళి నాయక్ మృతి తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందన్నారు. వీర కుమారుడిని కోల్పోయిన ఆ తల్లిదండ్రుల బాధను 130 కోట్ల మంది భారతీయులు పంచుకుంటున్నారన్నారు. మురళి నాయక్ మృతిని ఊరికే వదిలేది లేదని.. పాకిస్తాన్ శత్రువులకు భారత ప్రభుత్వం దీటైనా జవాబు చెబుతుందన్నారు. ఆ వీర జవాన్ కుటుంబానికి జనసేన పార్టీ తరపున ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నట్లు టిసి వరుణ్ అన్నారు.





## బండిశూల ఉత్సవాలు జెసి ప్రభాకర్ రెడ్డి

**పెద్దవడుగూరు, మేజర్ న్యూస్:** మండలంలోని రామరాజుపల్లిలో వెలసిన సుంకులమ్మ, ముత్యాలయ్య బండిశూల ఉత్సవాలుకు తాడపత్రి మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి .ఉత్సాహపరిచారు డబ్బులు మారుమోగగా ప్రజలు చూసి జెసి మరింత ఉత్సాహంగా నృత్యాలు చేసి పలువురిని ఆశ్చర్యపరిచారు చిన్నవడుగూరు రోడ్డు నుంచి అంబేద్కర్ కూడలి వరకు ఊరేగింపు ర్యాలీ కార్యక్రమం నిర్వహించగా ఎలాంటి సంఘటనలు జరగకుండా సిఐ రామసుబ్బయ్య పెద్దవడుగూరు పెద్దపప్పూరు మండల ఎస్సైలు ఆంజనేయులు నాగేంద్రప్రసాద్ పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.
చిన్నవడుగూరు కు చెందిన యువ నాయకుడు దివాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఊరేగింపు కార్యక్రమం చేపట్టగా మండలంలోని పలు గ్రామాలకు చెందిన తెదేపాశ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.





## హంద్రీనీవా ప్రధాన కాలువ వెడల్పు పనులు... నిర్దేశిత సమయానికి పూర్తి చేయాలి

### హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ పనులను పరిశీలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** హంద్రీనీవా సుజల స్రవంతి ప్రధాన కాలువ విస్తరణ పనులను నిర్దేశిత కాలానికి పూర్తి చేయాలని, పనుల విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే సహించేది లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అధికా రులను ఆదేశించారు. శుక్రవారం ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూర్ మండలంలోని చాయాపురం వద్ద హంద్రీనీవా సుజల స్రవంతి పనులను ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా శాసనసభ్యులు, అధికారులతో కలిసి పరిశీలించారు. క్షేత్రస్థాయిలో జరుగుతు న్న పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. హంద్రీనీవా పనులపై అధికారులు ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను తిలకించారు.కి. మీ మేర సాగుతున్న పనులను డ్రోన్ ద్వారా పరిశీలించారు. ప్రోగ్రామింగ్ ద్వారా రోజూ ఎంత మేర పనులు చేశారు డ్రోన్ ద్వారా పర్యవేక్షించాలని సూచించారు. నాలుగు ఏజెన్సీల ద్వారా పనులు చురుగ్గా జరుగుతున్నాయని ఈ సందర్భంగా అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇటీవల నాలుగు సార్లు వర్షాలు కురవడంతో పనులకు కొంత మేరకు ఆటంకం ఏర్పడినట్లు అధికారులు తెలుపగా ఇకపై వేగంగా పనులు సాగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. నిర్దేశిత కాల వ్యవధిలోపు ఎట్టి పరిస్థితుల్లో పనులు పూర్తి చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు మరోసారి ఆదేశించారు.



## బాల్య వివాహాలపై కిశోరి బాలికలకు అవగాహన

### రాకెట్ల తండాలో కిశోరి వికాసం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వేసవి సెలవుల్లో కిశోరి బాలికల్లో సామాజిక అంశాలపై అవగాహన కల్పించే ప్రతిష్టాత్మక కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం నడుం బిగించిందని, గతంలో ఎన్నడు లేనివిధంగా అంశాల వారీగా కార్యాచరణ అమలు చేస్తోందని హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.ఎండి షఫీ, సిహెచ్ఓ నాగ రంగయ్య తెలిపారు. కిశోరి వికాసం శిక్షణ కార్యక్రమంలో భాగంగా శనివారం రాకెట్ల తండా అంగన్వాడీ కేంద్రంలో కార్యకర్త సజ్జమ్మ ఆధ్వర్యంలో కిశోరి బాలికలకు బాల్య వివాహాలు, పునరుత్పత్తి ఆరోగ్యం ప్రభావం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బాల్య వివాహాల వలన అమ్మాయిలు చదువుతోపాటు ఆరోగ్యం పాడవుతాయని, శారీరక మానసిక ఆరోగ్యం పై ప్రభావం పడుతుందని సూచించారు. చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేయడంతో అమ్మాయిలు గృహహింస, లైంగిక హింసకు గురయ్యే అవకాశముందని గుర్తు చేశారు. దీంతో పుట్టబోయే పిల్లలపై ప్రభావం ఉంటుందన్నారు. తక్కువ బరువుతో, మృత శిశువు జన్మించడం, అనారోగ్యంతో ఉండే పిల్లలు పుట్టడం లాంటివి చోటు చేసుకుంటాయని తెలిపారు. ఎవరైనా తల్లిదండ్రులు బలవంతపు బాల్య వివాహం చేయడానికి ప్రయత్నిస్తే 1098 నంబర్ కి ఫోన్ చేసి రక్షణ పొందవచ్చని చెప్పారు. అమ్మాయిలు చదువు మానేసి డ్రాప్ అవుట్ అయితే పెద్దలు పెళ్లి చేసే ప్రయత్నాలు చేస్తారని, కావున అమ్మాయిలు శ్రద్ధగా చదువుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శేఖర్, సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శి రామాంజినమ్మ, అంగన్వాడి కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు.



## అమరవీరుడు మురళి నాయక్ మృతికి శ్రీవాణి విద్యా సంస్థలు దిగ్భ్రాంతి..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** అమరవీరుడు మురళి నాయక్ మృతికి శ్రీవాణి డిగ్రీ పీజీ కళాశాల సీఈఓ పి. సుధాకర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె. హెచ్. వనజమ్మ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ వై నాగరాణిలు శుక్రవారం దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పాకిస్తాన్ భారత్ మధ్య జరిగిన యుద్ధంలో దేశం కోసం వీరమరణం పొందిన సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం పుట్టగుండ్లపల్లి తండా శ్రీరాం నాయక్ కుమారుడు మురళి నాయక్ మన దేశం కోసం వీరమరణం పొందారన్నారు. ఎం మురళి నాయక్ 2019 -2022 విద్యాసంవత్సరాలలో బీకాం శ్రీ వాణి కళాశాల లో పూర్తి చేశాడని, ఈ మూడేళ్ల వ్యవధిలో యన్ సి సి కార్యక్రమాలలో చురుకుగా ఉంటూ, స్పోర్ట్స్ లో కూడా చాలా బహుమతులు గెల్చుకోవడం జరిగిందన్నారు. డిగ్రీ మూడవ సంవత్సరంలో ఆర్మీలో స్థానాన్ని సంపాదించి అతని తల్లిదండ్రులతో పాటు కాలేజీ ఉపాధ్యాయులు తోటి విద్యార్థులను ఆశ్చర్య పరిచాడని పేర్కొన్నారు. కానీ దురదృష్టవశాత్తు తెలుగు జవాన్ మురళి నాయక్ మరణించడం చాలా బాధాకరం అని ,ఇటువంటి యువ కిశోరం ను కోల్పోవటం భరత మాతకు తీరని లోటని అన్నారు. కళాశాల అతని మృతి పట్ల తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. అతని వీరమరణం పట్ల అధ్యాపకులు ఏ. సుధీర్ రెడ్డి, ఎన్ సి సి కోఆర్డినేటర్లు రామస్వామి నాయక్, నర్మదా, సి. ముత్యాలప్ప, కొండన్న, నర్సా నాయుడు, స్వర్ణలత, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు అతనికి అతని కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

# జాతి సేవలో జవాన్ మురళి వీర మరణం

▸▸ మొదటి పేజీ తరువాయి

బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అం డగా ఉంటుందని వారు స్పష్టం చేశారు. పాకిస్తా న్‌తో జరుగుతున్న యుద్ధంలో గోరంట్ల మండలం కల్లి తాండ గ్రామానికి చెందిన వీర జవాన్ మురళీ నాయక్ వీరమరణం పొందారు. అన్న విషయం తెలుసుకున్న వెంటనే మంత్రి కల్లితాండ గ్రామానికి వెళ్లి మురళీ నాయక్ తల్లిదండ్రులను శపరామర్శించారు. కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న మురళీ నాయక్ తల్లిదండ్రులు శ్రీరాములు నాయక్, జ్యోతిభాయిని చూసి మంత్రి భావోద్వేగానికి గురై కంటతడి పెట్టారు. తేరుకున్నాక మురళీ నాయక్ తల్లిదండ్రులను ఓదార్చారు. ప్రభుత్వంతో పాటు దేశమంతా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. జవాన్ మురళినాయక్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. తమ ఏకైక బిడ్డ యుద్ధంలో వీర మరణం చెందడంతో మురళీ నాయక్ తల్లిదండ్రులు శ్రీరాములు నాయక్, జ్యోతిభాయి కడుపు కోత వర్ణనాతీత మన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన మురళీ నాయక్ ను సూర్య చంద్రులు ఉన్నంత వరకూ యావత్ భారత జాతి గుర్తించుకుంటుందని మురళీ ప్రాణ త్యాగం వృథా కానివ్వబోమని, శత్రువును చిత్తుగా ఓడించి తీరుతామని తెలిపారు. పాకిస్తాన్ తో జరుగుతున్న ధర్మయుద్ధంలో కేంద్ర ప్రభుత్వానికి, సైనికులకు రాజకీయాలకూ అతీతంగా అండగా ఉండాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు.

**గోరంట్లలో మురళీ నాయక్ విగ్రహం ఏర్పాటు చేస్తాం**

భారత జాతి గౌరవం ధర్మం కోసం జరుగుతున్న పోరాటంలో మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని మంత్రి ఆవేదన వ్యక్తంచేశారు. వీర జవాన్ తల్లిదండ్రులు విషాదంలో ఉన్నా తమ బిడ్డ దేశం కోసం ప్రాణాలు అర్పించడంపై ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. బాధిత కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. తాను కూడా సొంతంగా రూ.5 లక్షల చెక్కు ను అందజేసినట్లు మంత్రి సవిత తెలిపారు. మురళీ నాయక్ ధైర్య సాహసాలు భవిష్యత్తు తరాలకు తెలియాలనే లక్ష్యంతో గోరంట్ల మండలం ప్రధాన కూడలి లో ఆయన విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు.

**ఫోన్లో సీఎం చంద్రబాబు పరామర్శ...**

మురళీ నాయక్ తల్లిదండ్రులను సీఎం చంద్రబాబునాయుడు ఫోన్ లో పరామర్శించినట్లు మంత్రి సవిత తెలిపారు. మురళీ ధైర్య సాహసాలను చూసి దేశం గర్విస్తోందని, అన్ని విధాలా కుటుంబానికి అండగా ఉంటామని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చినట్లు వెల్లడించారు. మురళీ నాయక్ మృతదేహం శనివారం బెంగుళూరు నుంచి స్వగ్రామానికి వస్తుందని, ప్రభుత్వ లాంఛనా లతో అంత్యక్రియలు నిర్వహిస్తామని మంత్రి సవిత తెలిపారు.

అంతకుముందు మురళినాయక్ చిత్ర పటానికి మంత్రి సవిత నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్, పట్టణ కన్వీనర్ రఘునాథ్ రెడ్డి, సర్పంచ్ సరోజ నాగేనాయక్ బాలకృష్ణ చౌదరి, ఉత్తమ రెడ్డి, నరేష్ కుమార్, నిమ్మల శ్రీధర్, పచ్చ అశోక్ కుమార్, రూపభా దేవుడు సుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డి, జనసేన సంతోష్, వేణు జయరామ్, మాజీ జడ్పీటీసీ గోపాల్ రెడ్డి, షణ్ముఖ నాయక్, కన్నారెడ్డి, రామచంద్ర రెడ్డితో పాటు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలపై కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలి..

## సూపర్ వైజర్ సునాలిని



నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండల కేంద్రం లోని మసీదు కట్ట వద్ద అంగన్వాడీ సెంటర్ 1 సిడిపిఓ భారతి ఆదేశాల మేరకు కిషోర్ వికా సం వేసవి శిక్షణ కార్యక్రమం ను నిర్వహించినట్లు ఐసిడిఎస్ సూపర్ వైజర్ సునాలిని తెలియజేశా రు.ఈసందర్భంగా సునాలిని మాట్లాడుతూ బాలికలకు ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం 'కిశోరి వికాసం' పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించిందని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా విద్య, ఆరోగ్యం, నైపుణ్యం, ఎదుగుదల, పోటీతత్వం, వ్యక్తిగత శుభ్రత వంటి అంశాలపై బాలికలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. బాల్య వివాహాలు జరగకుండా కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలని, ఆడపిల్లలు స్కూల్ డ్రాప్ అవుట్స్ కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.అంగన్వాడీ కేంద్ర పరిధిలోని కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.బాల్య వివాహాల వలన జరిగే నష్టాలు గురించి వివరించారు.18 సంవత్సరాల లోపు బాలికలు వివాహం చేయకూడదని తెలిపారు. బాల్య వివాహాల వలన బాలికలకు తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని అన్నారు. చిన్న వయసులోనే గర్భం ధరించడం వలన మాత శిశు మరణాలు సంభవిం చవచ్చునని తెలిపారు.బాల్య వివాహాలను అడ్డుకోవడానికి 1098 నంబర్ కు ఫిర్యాదు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు రామాంజనమ్మ, వెంకటలక్ష్మి, కిషోర్ బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



గార్లదిన్నె, మేజర్ న్యూస్ : మండలం పరిధిలోని ఎర్ర గుంట్ల గ్రామంలో కుటుం బ కలహాలతో మనస్తాపం చెంది కుటుంబ సభ్యులు ఆత్మహత్యకు పాల్పడగా కుటుంబంలోని తల్లి, కొడుకు మరణించగా కూతురు ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఈ విషయం పై ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ప్రత్యేక చొరవ తీసుకొని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీ వినతి చేశారు. ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ వినతి మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెంటనే స్పందించి సీఎంఆర్ఎఫ్ క్రింద 12 లక్షల రూపాయలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి ఎమ్మెల్యే బండారు కృతజ్ఞతలు తెలిపారు. మంజూరైన సహాయ నిధి తన చదువుకు మరియు ఇతర వైద్య ఖర్చులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయడంతో ముఖ్యమంత్రికి యువతి కృతజ్ఞతలు తెలిపారు.



# గుంతకల్లు బార్ అసోసియేషన్ ఎన్నికలలో అధ్యక్షుని స్థానానికి ఏజిపి హేమాద్రిపై బి జయరాం విజయం

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు బార్ అసోసియేషన్ ఎన్నికలలో అధ్యక్షుని స్థానానికి ఏజిపి హేమాద్రి జయరాం పోటీపడ్డా రు. మొత్తం 92 ఓట్లు పోలు కాగా 6 ఓట్ల మెజార్టీతో ఏజిపి హేమాద్రిని ఓడించారు. అలాగే బారసోసియేషన్ సెక్రటరీ స్థానానికి శ్యామల, రమేష్ పోటీ చేసి 35 ఓట్ల మెజార్టీతో బి రమేష్ విజయం సాధించారు. అలాగే వైస్ ప్రెసిడెంట్ ఎస్ వెంకటేశ్వర్లు, కోశాధికారి చంద్రశేఖర్, స్పోర్ట్స్ సెక్రటరీ తిమ్మప్ప ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎలక్షన్ ఆఫీసర్ గా సి వెంకటేశ్వర్లు, అడిషనల్ ఎలక్షన్ ఆఫీసర్ గా వీర వరప్రసాద్ డిక్లరేషన్ అందించారు. అధ్యక్షులు కార్యదర్శులు విజయం సాధించినందుకు న్యాయవా దులు స్వీట్లు పంచి వారిని న్యాయవాదులు పూలదండలు, శాలువాతో ఘనంగా సన్మానించారు. జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు జడ్జి మంజుల మేడం కలిసి పరిచయ కార్యక్రమం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బిఎస్ కృష్ణారెడ్డి, మహమ్మద్ యూనిస్, వి నాగరాజు, ఈదురువలి, సి. గోపాలకృష్ణ, జై. సురేష్ కుమార్, ధనుంజయ, నాగ శేషు, చెన్నకేశవులు, ఆర్ బడేసాబ్, వెంకట్ నాయుడు, రవి కిరణ్, తదితర న్యాయవాదులు న్యాయవాదులకు అభినందనలు తెలిపి విజయోత్సవంలో పాల్గొన్నారు.

# ఉచిత కంటి పరీక్ష వైద్య శిబిరం

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్: డి. హీరేహాళ్ మండల కేంద్రంలోని దివంగత పారిశ్రామికవేత్త ఇబ్రహీం సాహెబ్ జయంతి సందర్భంగా వారి స్వగృహం ఆవరణలో సోమవారం ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహిస్తున్నట్లు మండల వైకాపా సీనియర్ నాయకులు సింగాడి జగదీష్ తెలిపారు. ఈ కార్యక్రమం ఇబ్రహీం సాహెబ్ ఫౌండేషన్ అధ్యక్షులు హెచ్. ఇ. దాదాకలందర్, కర్నాటక బళ్ళారి పట్టణానికి చెందిన డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి ల ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు. దివంగత పారిశ్రామికవేత్త ఇబ్రహీం సాహెబ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని ప్రజల సౌకర్యార్థం ప్రతి ఏటా సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని అందులో భాగంగా ఈసారి ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆయనవివరించారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్యులు డాక్టర్ నెవిల్లేహాల్ దాదాపీర, పరప్పనపర మహేష్, కే.బాబు, కధార్ రెడ్డెన్ పాల్గొంటున్నట్లు సింగాడి మంజునాథ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# గర్భవతులు పోషక విలువలతో కూడిన పౌష్టికాహారం తీసుకోవాలి

## డాక్టర్ వెంకటేష్ నాయక్



ఉరవకొండ, మేజర్ న్యూస్ : గర్భవతులు ప్రతిరోజు పోష క విలువలు గలిగిన తాజా ఆకుకూ రలు, కూరగాయలు, పండ్లు, గుడ్లు మిళితమైన పౌష్టికాహారాన్ని తీసుకో వాలని డాక్టర్ వెంకటేష్ నాయక్ తెలిపారు. మండ లంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం డాక్టర్ వెంకటేష్ నాయక్ అధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమా న్ని నిర్వహించారు. ఇందులో భాగంగా హాజరైన గర్భవతులకు పలు రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత అలవరుచుకోవాలని సూచించారు. వడదెబ్బ నుండి రక్షణ కోసం, బీపీ వలన కలిగే అనర్థాలను అధికమించేందుకు పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్. ఎండి షఫీ, సిహెచ్ఓ నాగ రంగయ్య మాట్లాడుతూ కొంతమంది గర్భిణీలు గర్భస్థ లింగ నిర్ధారణ చేయించుకుని గర్భంలో ఉన్నది ఆడ శిశువు అయితే భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారని, ఇలాంటివి చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాకెట్ల గ్రామానికి చెందిన ముత్తులూరు హరికృష్ణ ఆయన తండ్రి దివంగత ముత్తులూరు విజయభాస్కర్ జ్ఞాపకార్థం హాజరైన గర్భవతులకు వారి సహాయకులకు భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, ఫార్మాసిస్ట్ మంగమ్మ, స్టాఫ్ నర్స్ సునీత, ఎల్ టి రాణి, ఏఎన్ఎం లు కోమల, పద్మావతి, చాముండేశ్వరి, లలిత, అనూష, సలీమా తదితరులు పాల్గొన్నారు.

# కిషోర్ బాలికల సమగ్రాభివృద్ధికి చర్యలు



గుంతకల్లు, అర్బన్ మేజర్ న్యూస్ : మహిళా శిశు సంక్షేమ శాఖ అధికా రిని అయిన ఎం నాగమణి ఆదేశాల మేరకు గుత్తి ప్రాజెక్ట్ సిడిపిఓ భారతి ఆదేశాల మేరకు గుంతకల్లు గుంత బావి వీధి అంగన్వాడి కేంద్రంలో సెక్షన్3 కిషోర్ వికాసం పునరుత్తి – బాల్య వివాహం వల్ల కలిగే నష్టాలు ప్రాజెక్ట్ ఐసిడిఎస్ సూపర్వైజర్ బి పుష్పవతి కిషోర్ బాలికలను ఉద్దేశించి అవగాహన కార్యక్రమం నిర్వహించా రు జిల్లా బాలల పరిరక్షణ సమితి నుండి రమాదేవి మాట్లాడుతూ వేసవి సెలవుల దృశ్య దశలవారీగా అవగాహన సదస్సులు నిర్వహించున్నట్లు చెప్పారు. మే రెండవ తేదీ నుంచి జూన్ 10వ తేదీ వరకు కిషోర్ బాలికలు వేసవి సెలవుల్లో నిర్వహించాల్సిన అవగాహన కార్యక్రమాలపై వివరించారు.

# 4 గంటల పాటు విద్యుత్ అంతరాయం

రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం మండల పరిధిలో 74 ఉడేగోళం గ్రామంలో ఉన్న 132/33 కేవీ సబ్ స్టేషన్లో మరమ్మత్తులు చేస్తు న్న కారణంగా 4 గంటల పాటు విద్యుత్ లో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏడీఈ శ్రీనివాస్ నాయుడు శుక్రవారం తెలిపారు. నేటి (శనివారం) ఉదయం 6.30 గంటల నుండి 10.30 గంటల వరకు రాయదుర్గం, గుమ్మగట్ట మండలాల పరిధిలోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. కావున విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించాలని ఆయన కోరారు.

# ఘనంగా సాకే నారాయణస్వామి జన్మదిన వేడుకలు



బ్రహ్మసముద్రం మేజర్ న్యూస్: మేజర్ పంచాయతీ సర్పంచ్ సాకే రామా దేవి భర్త సాకే నారాయణస్వామి జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో టీడీపీ అభిమానుల మధ్య కోలాహలంగా నిర్వహించారు. ఈ జన్మదినం వేడుకలకు ఉమ్మడి ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, దేశళ కమిటీ సభ్యుడు ఆలం నరసా నాయుడు, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్ప రామలింగారెడ్డి, జిల్లా టిడిపి నాయకులు పర్వతనేని శ్రీధర్ బాబు, చెరువు సంఘం ప్రెసిడెంట్ రాచమల్లు సోమశేఖర్, కొట్టాలపల్లి టిడిపి నాయకులు రామచంద్ర రెడ్డి, కొర్రపాడు ఆదినారాయణ, రా కొట్టాలపల్లి రామకృష్ణారెడ్డి,డీలర్ శివ, గోగాకుల చిటంబరి, మాజీ ఎంపీటీసీ చెరుకూరి నారాయణస్వామి, వడ్డే బూసి తదితరులు పాల్గొన్నారు.

# భారత దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన అమర వీరుడు మురళీనాయక్

▸▸ మొదటి పేజీ తరువాయి



గడ్డం తాండ పంచాయతీ పరిధిలోని కల్లి తండాకు చెందిన జవాన్ మురళీ నాయక్ వీరమరణం పొందారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ వి.రత్న శుక్రవారం గ్రామా నికి వెళ్లి జవాను తల్లిదండ్రులను, ఓదా ర్చారు. జిల్లా పోలీస్ శాఖ తరపున జవాన్ కుటుంబానికి ప్రగాఢ సాను భూతి తెలియజేశారు. అనంతరం వీరజవాన్ మురళీ నాయక్ చిత్రప టానికి పూలమాలలు వేసి జోహార్లు అంటూ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. దేశ రక్షణ కోసం జరుగు తున్న యుద్ధంలో రాష్ట్రానికి చెందిన వీరజవాన్ మురళీ నాయక్ వీరమ రణం పొందారని, యువ జవాను మురళీ నాయక్ పేరు భారతీయ చరిత్ర పుటల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతుందన్నారు. ప్రభుత్వ లాంచనాలతో వీర జవాన్ అంత్యక్రియలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్లు ఎస్పీ గారు తెలియజేశారు. జిల్లా ఎస్పీతో పాటు, ఎ ఆర్ డీఎస్పి శ్రీనివాసులు, ఎస్బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, సీఐ శేఖర్, ఎస్బిఎస్ఐ ప్రదీప్ కుమార్, ఆర్,ఐ వలి, మహేష్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# రూ.కోట్లు విలువైన... పంచాయతీ స్థలం హాం ఫట్

**స్థానికాధికారుల సహకారం**

**రెచ్చిపోతున్న కబ్జారాయుళ్లు**

**యథేచ్ఛగా రిజిస్ట్రేషన్ బ్యాంకుల్లోనూ రుణాలు**

**చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు**





**సింగనమల, మేజర్ న్యూస్ :** సింగనమల నియోజకవర్గంలోని నార్పల మండల కేంద్ర నడిబొడ్డున అత్యంత విలువైన పంచాయతీ స్థలం యదేచ్ఛగా ఆక్రమి స్తూ, రిజిస్ట్రేషన్లు చేసేసు కొని ఏకంగా బ్యాంకుల్లో రుణాలు పొందుతు న్నారంటే స్థానిక అధికారుల సహకారం కబ్జా రాయుళ్లకు ఏ రేంజ్ లో అందుతుందో అర్థం చేసుకోవాలి. ఈ కథనంలో మీకు కనిపిస్తున్న ఆక్రమణ స్థలాలు ఎక్కడో కాదు నార్పల బస్టాండ్ దగ్గర, కూత లేరు బ్రిడ్జి పక్కన మన పంచాయతీ స్థలాలే. ఈ విషయం స్థానికంగా ఉన్న ఎవరిని అడిగినా ఇట్టే చెప్పేస్తారు. ప్రజలకు ఉపయోగపడాల్సిన ఆ స్థలాలు ప్రస్తుతం వ్యక్తిగత స్వార్థం అక్రమార్జనకు వాడేసుకుంటుంటే స్థానిక అధికారులు చోద్యం చూడడం వెనుక పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కబ్జారాయుళ్లకు స్థానికంగా ఉన్న కొందరు అధికార పార్టీ రాజకీయ నాయకుల సహకారం కూడా ఉన్నట్లు తెలుస్తుంది. ఆ నేతల సహకారంతోనే అది పంచాయతీ స్థలమని తెలిసినా ఎంచక్కా రిజిస్ట్రేషన్లు బ్యాంకుల్లో రుణాలు పొందుతుండడం విశేషం. ఈ కథనానికి సంబంధించి మరింత సమాచారాన్ని సంబంధిత మండల అధికారులు సహకరించిన సహకరించకపోయిన అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా ఆ స్థలాలకు సంబంధించిన మొత్తం వ్యవహారాన్ని మరో కథనంలో మేజర్ న్యూస్ వివరించే ప్రయత్నం చేస్తుంది.

## ధర్మకర్తల మండలికి దరఖాస్తుల ఆహ్వానం



**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పాల్తూరు గ్రామ సమీపంలో ఉన్న ఉండబండ శ్రీ వీరభద్రస్వామి దేవాలయంకు సంబంధించి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులుగా దరఖాస్తు చేసుకోవాలని దేవాలయ కార్య నిర్వహణ అధికారి కె.విజయ్ కుమార్ శు క్రవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. ఆసక్తి కలిగిన వారు పారం-2 లో చిరునామా నమోదు చేసి, దరఖాస్తును 20 రోజుల్లో దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ అనంతపురం కార్యాలయంలో సమర్పించాలని ఈవో సూచించారు. మండలంలో భక్తాదులు, గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# జెసి ప్రభాకరుడి విన్నపం ఎప్పుడూ వినూత్నమే..

▸▸ మొదటి పేజీ తరువాయి





హంద్రీనీవా పనులను పరిశీలించేందుకు అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డితో కలిసి టిడిపి రాష్ట్ర నాయకులు, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి వెండి పళ్లెంతో అనంతవాసుల విజ్ఞాపనను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వెండి పళ్లెంలో వెనుకబడిన అనంతపురం జిల్లాకు.. మీ రాక ఆశా కిరణం..! సాగునీరు లేనిదే పంట లేదు.. పంట లేనిదే ఉపాధి లేదు..! యావత్ వలసలు ఆపాలంటే నీరు కావాలి..! మా భవిష్యత్తుకు నీరే ప్రాణాధారం..! మీ సహకారంతో పంటలు పండించి పల్లెలు వెలిగిస్తాం..! సాగునీరు ఇవ్వండి.. మిమ్మల్ని గుండెల్లో నిలుపుకుంటాం..! అంటూ వెండి పళ్లెంలో యువ జెసి బ్రదర్స్ జెసి పవన్ రెడ్డి, జెసి అస్మిత్ రెడ్డి ఫోటోలతో కూడిన వినతి పత్రాన్ని అందించడం ఆకర్షణీయంగా.. అంతకుమించి చర్చనీయాంశంగా నిలిచిం ది. సీఎం చంద్రబాబు నాయుడు అనంత జిల్లా పట్ల.. జెసి సోదరుల పట్ల తనకెప్పుడూ ప్రత్యేక అభిమానం ఉందని పేర్కొనడం విశేషం. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును జేసీ అస్మిత్ రెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.





# గత పాలకుల నిర్లక్ష్యంతో హంద్రీనీవా పనులు ఆగిపోయాయి

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** జూలై 10న హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా నీటిని విడుదల చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రాజెక్టులో ఫేజ్ - 1, 2 కింద 554 కి.మీ. మేర కాలువ లైనింగ్, వెడల్పు పనులకు రూ.3,873 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంతో ఐదేళ్లు హంద్రీనీవా పనులు ఆగిపోయాయని, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పనులను శరవేగంగా పూర్తి చేస్తోందని అన్నారు. పోలవరం-బనకచర్ల పూర్తయితే సీమలో కరువు అనే మాట వినబడదని, రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరు అందుతుందని అన్నారు. అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం చాయాపురంలో హంద్రీనీవా సుజల స్రవంతి పనులను క్షేత్రస్థాయిలో సీఎం పరిశీలించారు. అనంతరం చాయాపురంలో నిర్వహించిన ప్రజావేదికలో పాల్గొన్నారు. దేశ రక్షణలో ప్రాణాలు కోల్పోయిన మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని సీఎం చంద్రబాబు రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి సీఎం మాట్లాడారు.

### సీమను రతనాలసీమ చేస్తానని ఆరోజే చెప్పా ..

1996, మార్చి 11వ తేదీన నేను ఉరవకొండ నియోజకవర్గంలో హంద్రినీవాకు శంకుస్థాపన చేశాను. మనందరి ప్రియతమ నేత ఎన్టీఆర్ కల హంద్రినీవా. ఆనాడు రాయలసీమకు నీరు లేదు. ఎడారిగా మారిపోతుందని అందరూ చేతులెత్తేశారు. అలాంటి పరిస్థితుల్లో నమ్మకం కల్పించిన వ్యక్తి ఎన్టీఆర్. ఆనాడు కృష్ణా జలాలను బచావత్ అవార్డు ప్రకారం కేటాయించేవారు. మిగులు జలాలు వాడుకునే అవకాశం ఏపీకి ఉందని భావించిన ఎన్టీఆర్ హంద్రినీవా, గాలేరు, నగరి, తెలుగుగంగ వంటి ప్రాజెక్టులు తెచ్చి సీమ దశదిశా మార్చే ప్రయత్నం చేశారు. ఆ తర్వాత నేను ముఖ్యమంత్రి అయ్యాక సీమకు ఏం చేయాలో అన్నీ చేశాను.

### చెప్పిన గంటలోనే జీవో ఇచ్చానీరు ఉంటేనే ఏదైనా సాధ్యం.

నీటి వనరుల కోసం హంద్రినీవాను వెడల్పు చేస్తానని చెప్పిన గంటలో జీవో ఇచ్చాను. అదే సమయంలో 37 శాతం పనులు పూర్తి చేశాను. 2014లో మేం గెలిచాక సీమ ప్రాజెకక్టులపై దృష్టి పెట్టాం. కియా పరిశ్రమను ఏపీకి రమ్మంటే నీళ్లు ఎక్కడున్నాయో చెప్పమన్నారు. ఆరు నెలల సమయం తీసుకుని గొల్లపల్లి ప్రాజెక్టు పూర్తిచేసి ఐదేళ్లలోనే కరువు జిల్లాకు కియా వచ్చేలా చేశాం. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో ఒక్క రూపాయి ఖర్చు పెట్టారా, ఒక్క రోడ్డుకైనా మట్టి వేశారా, గుంటలు పూడ్చారా, కాల్వల్లో గంప మట్టి తీశారా … అలాంటి ప్రభుత్వాల వల్ల ప్రజలకు ఒరిగేది ఏమీ ఉండదు.

### మీలో ఆనందానికి హంద్రినీవానే కారణం

హంద్రీనీవా ప్రాజెక్టు కోసం 512 ఏజెన్సీలు పనిచేస్తున్నాయి. మొత్తంగా 1040 మిషన్లు పనిచేస్తున్నాయి. మొన్నటి వరకూ పుట్టపర్తి చుట్టుపక్కల నీరు కనిపించేది కాదు. ఇప్పుడు ఎక్కడ చూసినా నీరు కనిపిస్తుంటే ఆనందంగా ఉంది. ఒకప్పుడు ఇక్కడి జనం దిగాలుగా ఉండేవారు. ఇప్పుడు హుషారుగా ఉన్నారు. నీరు అందడంతోనే మీలో ధైర్యం వచ్చింది. అందుకు హంద్రినీవానే కారణం. శ్రీశైలం రిజర్వాయర్ నుంచి కుప్పం వరకూ హంద్రినీవా 770 కిలోమీటర్లు పొడవుంది. ఇది ఆసియాలోనే పొడవైనది.

### ప్రాజెక్టు పూర్తయితే ప్రతి ఎకరాకు సాగునీరు

ప్రాజెక్టు పూర్తయితే ఫేజ్-2 కింద అనంతపురం జిల్లాలో 33,617, సత్యసాయి జిల్లాలో 1,93,383, కడప జిల్లాలో 37,500, చిత్తూరు జిల్లాలో 1,40,000 ఎకరాలు కలిపి మొత్తం 4,04,500 ఎకరాలకు సాగునీరు అందుతుంది. దేశంలోనే 90 శాతం డ్రిప్ ఇరిగేషన్ కు సబ్సిడీ ఇచ్చేది ఏపీ ప్రభుత్వమే . పోలవరం-బనకచర్ల పూర్తయితే రాష్ట్ర ముఖచిత్రం మారిపోతుంది. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ తో టెర్రరిస్టులను హతం చేసింది. దేశ రక్షణలో భాగంగా మన తెలుగుబిడ్డ మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధించింది. అతని ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను. మురళీ నాయక్ కుటుంబానికి అండగా ఉంటాం.

### రాష్ట్రమంతటా సంక్షేమ ఫలాలు

రాష్ట్రంలోని అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయి. 63 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నాం. ఇందుకోసం రూ. 33 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. ప్రతి వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌరులకు ప్రభుత్వ సేవలు అందిస్తున్నాం. భద్రత విషయంలోనూ కఠినంగా వ్యవహరిస్తున్నాం.

### ఉరవకొండలో అభివృద్ధి పరుగులు

ఉరవకొండకు టెక్స్ టైల్ పార్క్ మజూరు చేస్తున్నాం. గొట్టిపాడు దగ్గర బ్రిడ్జ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తాం. కొట్టాలపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేస్తున్నాం. జీడిపల్లి నిర్వాసితులకు వెంటనే పరిహారం అందిస్తాం. 40 వేల ఎకరాల్లో మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు పునరుద్ధరిస్తాం. రామసాగరం బ్రిడ్స్ ,జీడిపల్లి, భైరవాని తిప్ప, పేరూరు సహా అన్నింటికి ప్రాధాన్యత ఇచ్చి పూర్తిచేస్తాం. చాయాపురం గ్రామాభివృద్ధికి ప్రభుత్వ పరంగా సహాయం అందిస్తాం.

### పీ4తో పేదరిక నిర్మూలనకు శ్రీకారం

అభివృద్ధి వికేంద్రీకరణ గురించి ఆలోచిస్తున్నాను. సమాజంలో పైకొచ్చిన 10 శాతం మంది కింద స్థాయిలో ఉన్న 20 శాతం మందిని ఆదుకోవాలి. 2029 నాటికి పేదరికం లేని సమాజాన్ని తయారుచేయడం నా లక్ష్యంగా పెట్టుకున్నాను. ఉగాది రోజున పీ4కు శ్రీకారం చుట్టాం. ఆగస్టు 15 నాటికి 20 లక్షల కుటుంబాల బాధ్యత తీసుకునే మార్గదర్శులను రెడీ చేస్తాం. ఒక మనిషిగా సాటి మనిషికి సాయం చేయాలి. ఈ పవిత్ర కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సీఎం చంద్రబాబు కోరారు.

# పెన్నహొబిలం చేరిన నరసింహస్వామి ఉత్సవమూర్తులు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహొబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని స్వామివారి ఉత్సవమూర్తులు పెన్నహొబిలం ఆలయానికి చేరాయి. శుక్రవారం ఆమిద్యాల పెన్నోబులేసుని ఆలయంలో ఆలయ అర్చకులు గుండురావు ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సతీసమేత స్వామివారి ఉత్సవమూర్తులను పల్లకిలో కొలువు దీర్చి మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ గ్రామ పుర వీధుల వెంబడి ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఆనవాయితీ ప్రకారం మార్గమధ్యంలో విడిది మండపం వద్ద కొలువు దీర్చారు. అనంతరం ఆలయానికి చేరిన శ్రీదేవి, భూదేవి సమేత నరసింహ స్వామి వారి ఉత్సవమూర్తులను ఆలయ కార్య నిర్వహణ అధికారి సాకే రమేష్ బాబు, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యులు, అర్చకులు మయూరం బాలాజీ చార్యులు ప్రత్యేక పూజలు జరిపి భాజా భజంత్రీల నడుమ ఆలయ సన్నిధికి చేర్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రామకృష్ణ, సత్య, ఆలయ సిబ్బంది దీపక్, మారుతి ప్రసాద్, లీలావతి, రామకృష్ణ, దండా వెంకటేశులు, నరసింహులు, నాగేంద్ర భక్తులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబుకు స్వాగతం పలికిన బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్



అనంతపురం రూరల్, మేజర్ న్యూస్ : ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామం వద్ద హంద్రీనీవా కాలువ వెడల్పు పనులను ప్రారంభిం చేందుకు శుక్రవారం జిల్లాకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు పుట్టపర్తి విమానాశ్రయంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చంద్రబాబు కాసేపు కొనకొండ్ల రాజేష్ తో ముచ్చటించి జిల్లా పరిస్థితులపై అడిగి తెలుసుకున్నారు.

## జేసీ ప్రభాకర్ రెడ్డి నిరంకుశ వైఖరి ప్రజాస్వామ్య హక్కులకు విఘాతం

### – వైఎస్ఆర్సీపీ రాష్ట్ర యువజన కార్యదర్శి టీ సంజీవరెడ్డి



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: తాడిపత్రి ఏమన్నా ఇండియాలో పాకిస్థానా..కోర్టు ఆదేశాలను కూడా లెక్కచేయకుండా తాడిపత్రికి కేతిరెడ్డి పెద్దారెడ్డిని అనుమతించకపోవడం జె. సి. ప్రభాకరరెడ్డి నిరంకుశ వైఖరి ప్రజాస్వామ్య హక్కులకు విఘాతమనీ వైస్సార్సీపీ రాష్ట్ర యువజన కార్యదర్శి తలమర్ల సంజీవరెడ్డి విమర్శించారు. ఈ సందర్బంగాపుట్టపర్తి లో ని స్నేహలతా ఫౌండేషన్ కార్యాలయం లో మాట్లాడుతూ మీరు గద్వాల నుంచి తాడిపత్రికి వ్యాపారాలకోసం వలస వచ్చి మాజీ రాష్టపతి నీలం సంజీవరెడ్డి పుణ్యమా అని మీ తండ్రి జె. సి. నాగిరెడ్డికి రాజ్యసభ ఎం. పి. గా అవకాశం ఇచ్చారన్నారు.మీరు పాండిచ్చేరి నుంచి ఒక నెంబర్ పై పది పర్మిట్లు అక్రమంగా తెచ్చుకొని అక్రమ సంపాదనకు అలవాటుపడి దీనిని గత వైస్సార్సీపీ ప్రభుత్వానికి దురుద్దేశాలు అంటగట్టడం భావ్యం కాదన్నారు. కూటమి పెద్దలు జె. సి. ప్రభాకర్ రెడ్డిని సమర్థిచడం శోచనీయమన్నారు.జె. సి. ప్రభాకర్ రెడ్డి గారు మీ వైఖరి ఇంకనూ మారకుంటే ప్రజలు వైస్సార్సీపీ శ్రేణులు మిమ్ములను తిరిగి గద్వాలకు పంపే రోజులు వస్తాయన్నారు.

## ఆపరేషన్ సింధూర్‌కు పిలిస్తే రావడానికి సిద్ధం...బిజెపి ప్రభాకర్ రెడ్డి



నార్పల,మేజర్ న్యూస్ : పెహల్గామ్ ఉగ్రదాడి అనంతరం భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ చేపట్టి పాకిస్తాన్ ఉగ్రవాద స్థావరాలపై దాడి చేస్తోందని నార్పల మండల బిజెపి అధ్యక్షులు వడ్డీ ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు. అందులో భాగంగానే పాకిస్తాన్ నిన్న రాత్రి జమ్మూ కాశ్మీర్ ను టార్గెట్ చేసుకొని భారత ఎయిర్ బేస్ మీద సూసైడ్ డ్రోన్ అలాగే మిస్సైల్ తో అటాక్ ప్రయత్నించడం జరిగిందని,ఆ ప్రయత్నాన్ని భారత ప్రభుత్వం యస్ 400 సాయంతో సునాయాసంగా మిసైల్స్ ని నాశనం చేందని తెలిపారు.పాకిస్తాన్ ఇంకా కవ్వింపు చర్యలు చేస్తూనే ఉందని, సరిహద్దు ప్రాంతాల్లో కాల్పుల ఉల్లంఘన చట్టాన్ని అతిక్రమిస్తూనే ఉందని ఇటువంటి తరుణంలో ఒక మాజీ సైనికుడిగా భారతదేశం కోసం ఇప్పటికీ మా సేవలను భారత ప్రభుత్వం వినియోగించుకోవచ్చని దేశం కోసం పోరాటానికి ఇప్పటికైనా సిద్ధంగా ఉన్నామని ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు.

## బాధిత కుటుంబానికి బాసటగా నిలిచిన ఎమ్మెల్యే కందికుంట



గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండల కేంద్రానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త మారుతి ప్రసాద్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిం దే. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ విషయం తెలిసిన ఆ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని, తెలుగుదేశం పార్టీ కుటుంబానికి ఎల్లవేళలా తోడుగా ఉంటుం దని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం శుక్రవారం మారుతి ప్రసాద్ ఇద్దరు కుమారులకు యాభై వేలు చొప్పున ఇద్దరికీ 1,00,000 ఫిక్స్డ్ డిపాజిట్లు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సీఎం కొండయ్య,తూపల్లి సర్పంచ్ సిద్దారెడ్డి, మాజీ కో ఆప్షన్ సికిందర్, మైనార్టీ సెల్ అధ్యక్షులు అక్రమ్ భాష , దొనకొండ ఆనంద్, బూత్ ఇన్చార్జి బోర్ రవి, డీలర్ బాబు, సనావుల్లా, మెహరీష్ గౌడ్, ఐ టిడిపి పవన్ కుమార్, బూత్ కమిటీ, బ్యాంకు మేనేజర్ సహకారంతో బాండ్లు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

## నేడు పలు గ్రామాల్లో విద్యుత్ అంతరాయం

లేపాక్షి మేజర్ న్యూస్: లేపాక్షి మండలం లోని 33/11 కేవీ సబ్ స్టేషన్ సిరివరం ఫీడర్ లైన్ లో మరమ్మత్తుల భాగంగా నేడు (శనివారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ఉంటుంది. సిరివరం కొడిపల్లి ,తిరుమలదేవరపల్లి, గోపిందే వరపల్లి, గౌరీగానిపల్లి, విభూదిపల్లి,మనేపల్లి నాగేపల్లి, గ్రామస్తులు, రైతులు, సహకరించాలని ఎలక్ట్రికల్ అసిస్టెంట్ ఇంజనీర్ వెంకటేశులు ఒక ప్రకటనలో తెలిపారు.

## బాబా జయంతి ఉత్సవాలకు నిధులు మంజూరు చేయండి : ఎమ్మెల్యే



పుట్టపర్తి. మేజర్ న్యూస్: భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతోత్సవాల సందర్భంగా అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ఎమ్మెల్యే పల్లె సింధూర విన్నవించారు. అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం సత్యసాయి విమానాశ్రయానికి విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి లు పుష్పగుచ్చాలను అందించి స్వాగతం పలికారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులకు సంబంధించిన నిధులను మంజూరు చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేశారు. పలు అభివృద్ధి పనులకు సుమారు రూ. 120 కోట్లు నిధులు మంజూరు చేయాలని కోరారు.నియోజకవర్గంలో రహదారుల మరమ్మతుల కోసం, కొత్త చెరువు మండల కేంద్రంలో రూ 2 కోట్లతో మంజూరైన ఇండోర్ స్టేడియం అర్థాంతరంగా ఆగిపోయిందని వాటికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి వ్యక్తిగత కార్యదర్శికి ఎమ్మెల్యే అందించిన ప్రత్యేక వినతి పత్రాన్ని అందజేశారు.

## వీరమరణం పొందిన జవాను కుటుంబానికి ఆర్థిక సహాయం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : భారత్– పాకిస్తాన్ మధ్య జరుగుతున్న యుద్ధంలో భాగంగా జమ్మూ కాశ్మీర్లో జరిగిన కాల్పుల్లో వీరమరణం పొందిన సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం కల్లి తాండకు చెందిన జవాన్ మురళి నాయక్ కుటుంబాన్ని ఎస్సీ ,ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి , విద్యుత్ శాఖ ఏఈ విఎం రవిశంకర్ శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి వి ఎం రవిశంకర్ పూల మాలలు వేసి నివాళులర్పించి.. అతని తల్లిదండ్రులు జ్యోతిబాయి, శ్రీరామ్ నాయక్ దంపతులను ఓదార్చారు. అనంతరం తన వంతు సహాయంగా ఆ కుటుంబానికి రూ. 20వేల రూపాయలు ఆర్థిక సహాయంను అందించారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన రామలింగారెడ్డి



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : ఉరవకొండ నియోజకవర్గం చాయాపురంలో హంద్రీనీవా సుజల స్రవంతి పనుల పరిశీలనకు వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును హెలిప్యాడ్ దగ్గర శుక్రవారం ఉమ్మడి అనంతపురం జిల్లా ఏ డిసిసి బ్యాంకు చైర్మన్, శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటిమడుగు కేశవరెడ్డి టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి తదితరులు పుష్ప గుచాల అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు.

## యువతులకు చట్టాలపై అవగాహన ఉండాలి



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాజ్యాంగంలో పొందుపరచిన చట్టాలు, హక్కులు, బాధ్యతలపై యువతులు అవగాహన కలిగి ఉండాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ ఈశ్వరమ్మ తెలిపారు. మండలంలోని మెచ్చిరి గ్రామంలోని అంగన్ వాడీ కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన కిశోరి వికాసం కార్యక్రమంలో ఆమె పాల్గొని పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. బాల్య వివాహాల వల్ల యువతులకు కలిగే నష్టాలపై ఆమె వివరించారు. అలాగే అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మొబైల్ ద్వారా జరిగే సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం అన్నారు. మీ ఉన్నత భవిష్యత్తుతో పాటు తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు మనపై పెట్టుకున్న నమ్మకాన్ని. ఆశలను కాపాడాల్సిన బాధ్యత మీపైనే ఆధార పడిఉంటుందని తెలిపారు. అలాగే ఆరోగ్యపరమైన జాగ్రత్తలు, విద్యానైపుణ్యం, పోటీ తత్వం, వ్యక్తిగత పరిశుభ్రత గురించి ఆమె వివరించారు. అలాగే బాల్య వివాహాల నిర్మూలనపై కిశోర బాలికలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మెచ్చిరి లో ఉన్న రెండు మెయిన్, ఒక మిని అంగన్ వాడీ కేంద్రాల కార్యకర్తలు సావిత్రమ్మ, కాళమ్మ, భీమక్క ఏఎన్ఎం, ఆశావర్కర్లు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## వీర జవాన్ మురళి నాయక్ మృతి బాధాకరం

నంబుల పూలకుంట, మేజర్ న్యూస్ :పాకిస్తాన్ తో జరుగు తున్న పరస్పల దాడులలో వీర జవాన్ మురళి నాయక్ మృతి బాధాకరమని జయరాం తెలిపారు. నంబుల పూలకుంట మండల పరిధిలోని తిమ్మమ్మ మర్రిమాను గ్రామం నందు గ్రామస్తులతో కలసి భారతీయ జనతా పార్టీ సత్య సాయి జిల్లా సమాచార చట్ట హక్కు కన్వీనర్ జయరాములు నివాళులర్పించారు. దేశ రక్షణలో గోరంట్ల మండలానికి చెందిన వీర జవాన్ భరత మాత ముద్దు బిడ్డ మురళి నాయక్ అనే సైనికుడు ప్రాణాలు కోల్పోయారన్నారు. జయరాం మాట్లాడుతూ ఇండియా, పాకిస్తాన్ మధ్య యుద్ధం సందర్భంగా పోరాటంలో తుది శ్వాస కోల్పోవడం విషాదకరం.దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళి నాయక్ కు నివాళులు.ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను త్యాగాలను భారతజా తి ప్రజలు మరువరని అని తెలిపారు.

## ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికైన ఎస్వీ కళాశాల విద్యార్థులు

### – విద్యార్థులను అభినందించిన కళాశాల చైర్మన్, వైస్ చైర్మన్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ప్రముఖ బహుళ జాతీయ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికైన ఎస్వీ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థుల అభినందన సభ శుక్రవారం కళాశాలలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల చైర్మెన్ డా. సి. సోమశేఖరెడ్డి ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. వచ్చిన ఉద్యోగాలను సద్వినియోగం చేసుకొని మరింత ఉన్నత స్థయికి ఎదగాలని సూచించారు. కళాశాల వైస్ చైర్మన్ సి. చక్రధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతీ యేట తమ కళాశాల విద్యార్థులు వివిధ కంపెనీలలో ఉద్యోగాలు సాధించడం తమ కళాశాలకే గర్వకారణం అని కొనియాడారు. మొత్తం 12 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించగా... ఇందులో టిసిఎస్ కంపెనీలో 8, డేలోట్టి 1, విప్రో 1, హిటాచి 1, హుల్ కంపెనీలో 1 మంచి వేతనాలతో ఉద్యోగాలకు సాధించాలని తెలిపారు.అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్. ఏవి. ప్రసాద్ ప్రసంగిస్తూ విద్యార్థులు నైపుణ్యం లో మెలుకువలు పెంపొందించుకుంటేనే ఉన్నత స్థాయి కి వెళ్ళగలరని సభాముఖంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎ.ఓ . ఎ.శ్రీనాథ్ , ప్లేస్మెంట్ అధికారి ఎస్. సాయిరాం పాల్గొన్నారు.

# కియా ఇండియా అభివృద్ధికి వ్యూహాత్మక అవగాహన ఒప్పందం

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** దేశంలో ప్రముఖ మాస్ ప్రీమియం కార్ల తయారీ సంస్థ అయిన కియా ఇండియా ఇంజనీరింగ్ నైపుణ్యాన్ని పెంపొందించడం, పరిశోధన ఆధారిత ఆవిష్కరణలను ప్రోత్సహించడం మరియు ఆటోమోటివ్ మరియు ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ రంగాలలో భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న ప్రతిభను పెంపొందించడం అనే లక్ష్యంతో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, తిరుపతి (ఐ ఐ టి – టి) తో ఒక ఎంఓయూ (ఎం ఓ యు) పై సంతకం చేసింది. ఈ భాగస్వామ్యంలో భాగంగా, కియా ఇండియా ఐఐటీ–తిరుపతిలో విద్యా మౌలిక సదుపాయాలు, సహయోగ పరిశోధన కార్యక్రమాలు మరియు విద్యార్థుల అభివృద్ధి ప్రయత్నాలకు మద్దతుగా ఐదు సంవత్సరాల వ్యవధిలో (2025–2029) రూ.35 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు అంగీకరించింది. ఈ భాగస్వామ్యం, అదునాతన తయారీ, ఎలక్ట్రిక్ మొబిలిటీ, మరియు సస్టైనబుల్ ఆటోమటివ్ సాంకేతికతలలో ఐఐటీ– తిరుపతిని ప్రముఖ కేంద్రంగా అభివృద్ధి చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో ముఖ్యంగా విద్యార్థుల కోసం ఇంటర్న్ షిప్ కార్యక్రమం మరియు ప్రీ–ప్లేస్మెంట్ ఆఫర్లు (పి పి ఓ ఎస్) ప్రవేశపెట్టడం ద్వారా విద్యా రంగం మరియు పరిశ్రమ మధ్య అనుసంధానాన్ని మెరుగుపరచాలని ఉద్దేశం ఉంది. అలాగే, మెరిట్ మరియు ఆర్థిక అవసరాల ఆధారంగా అర్హత కలిగిన ఎంటెక్ విద్యార్థులకు స్కాలర్షిప్లు మరియు ఆర్థిక సహాయం అందించనున్నారు. ఈ సందర్భంగా కియా ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సీఈఓ గ్వాంగ్లూ




లీ మాట్లాడుతూ ఈ ఒప్పందం కేవలం ఒక అవగాహన ఒప్పందం కాదు, ఇది భారతదేశంలో మొబిలిటీ మరియు ఇంజనీరింగ్ భవిష్యత్తు కోసం సార్వత్రిక దృష్టిని ప్రతిబింబిస్తుందన్నారు. ఈ ఒప్పందంపై ఐఐటీ–తిరుపతి డైరెక్టర్ ప్రొఫెసర్ కె. ఎస్. సత్యనారాయణ ఈ దూరదృష్టితో కూడిన భాగస్వామ్యంలో కియా ఇండియాతో చేతులు కలుపడం మాకు సంతోషాన్ని ఇది సస్టైనబుల్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ మరియు టెక్నాలజీ లీడర్షిప్ విషయంలో భారతదేశ లక్ష్యాలకు మేము సహకరించాలన్న సంకల్పానికి నిదర్శనం. పరిశోధన ఆధారిత, సస్టైనబుల్ మొబిలిటీని ప్రోత్సహించడం, ఇంటర్న్ షిప్లు మరియు స్కాలర్షిప్ ద్వారా భవిష్యత్కు సిద్ధంగా ఉండే ప్రతిభను అభివృద్ధి చేయడమే ఈ భాగస్వామ్యం ముఖ్య ఉద్దేశ్యం.

# అయ్యప్ప దేవాలయమునకు రథము అందజేత - ఓంకార్ సిల్క్స్

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కేశవ నగర్ లో ఈ నెల 14వ తేదీన అయ్యప్ప స్వామి దేవాలయం ప్రారంభోత్సవం కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి దేవాలయమునకు అయ్యప్ప పండుగలలో పలు కార్యక్రమాలకు రథము అవసరముంటుంది అన్న సంకల్పంతో పట్టణంలోని ఓంకార్ సిల్క్స్ కు చెందిన అయ్యప్ప భక్తాదులు ఆలయంలో రథమును అందజేశారు. ఈ సందర్భంగా ఓంకార్ సిల్క్స్ అధినేతలు మాట్లాడుతూ మా కుటుంబంలోని పూర్వీకుల నుండి గత 30 సంవత్సరాలుగా అయ్యప్ప స్వామిని కొలుచు



చున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ధర్మవరం పట్టణంలో అయ్యప్ప దేవాలయం ప్రతిష్టించడం మాకు ఎంతో సంతోషాన్ని కలిగించిన సందర్భంలో ఒక అయ్యప్ప భక్తులుగా తమ కుటుంబం తరఫున ఒక రథమును ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ రథమును బెంగళూరులో రెండు నెలలుగా తయారుచేసి, విడిభాగాలను ఇక్కడ వచ్చి అమర్చడం జరిగిందని తెలిపారు. తదుపరి దేవాలయ నిర్మాణ వ్యవస్థాపకులు గురుస్వామి విజయ్ కుమార్, కీర్తిశేషులు కలవల నాగరాజు కుటుంబ సభ్యులు, బండపల్లి వెంకట జయప్రకాష్ ఓంకార్ సిల్క్స్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలను తెలుపుతూ వారు ఆశీస్సులను అందజేశారు.

## 'మాట నిలబెట్టుకున్నారు..

## మాదిగల పక్షాన ధన్యవాదాలు'

**– సీఎంకు రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్ కృతజ్ఞతలు**

**శ్రీ సత్యసాయి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ' ఏబీసీడీ వర్గీకరణ చేసి పెద్ద మాదిగను అవుతానంటూ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మీకు ఉమ్మడి అనంతపురం జిల్లాలోని మాదిగలు, మాదిగ జాతి ఉపకులాల తరపున ప్రత్యేక ధన్యవాదాలు' అని ముఖ్యమంత్రి చంద్రబాబుకు పుష్పగుచ్చాలు అందజేసి రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్ కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం పుట్టపర్తి విమానాశ్రయంలో



సీఎంను మర్యాదపూర్వకంగా కలిసి ఆయన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ ఎస్సీ కార్పొరేషన్ కు రూ. 344 కోట్ల బడ్జెట్ నిధులు ఇచ్చారని హర్ష వ్యక్తం చేశారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఎస్సీ కార్పొరేషన్ ఇచ్చిన యూనిట్స్ కు బ్యాక్ అండ్ సబ్సిడీ పెట్టడం ఇబ్బందిగా ఉందని, అదేవిధంగా అత్యంత వెనకబడిన ఉమ్మడి అనంతపురం జిల్లాకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ప్రత్యేక నిధుల కేటాయించడం వల్ల నిరుద్యోగ సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు.
ఎస్సీ రైతులకు సబ్సిడీ రూపంలో రాయితీలు కల్పించాలని, నూతనంగా ఏర్పడిన సత్య సాయి జిల్లాలో అంబేద్కర్ భవన నిర్మాణానికి ఐదు ఎకరాల భూమితో పాటు నిధులు మంజూరు చేయాలని కోరారు. జిల్లా నడిబొడ్డులో ఎస్సీ కాంప్లెక్స్ నిర్మాణానికి స్థలం కేటాయిస్తూ నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. పుట్టపర్తిలో,అంబేద్కర్ గురుకుల,ప్రభుత్వజూనియర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని,,ఉమ్మడి అనంతపురం, జిల్లా సత్యసాయి జిల్లా ఎస్సీల అభివృద్ధి, సంక్షేమం తదితర అంశాలపై ముఖ్యమంత్రికి గంగాధర్ విన్నవించారు

## ఉపాధి హామీ పనులు కల్పిస్తాం...

**ఎంపీడీవో భాస్కర్**



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల వ్యాప్తంగా ఉపాధి హామీ పనులు అడిగిన వారందరికీ కల్పిస్తామని ఎంపీడీఓ భాస్కర్ తెలియజేశారు. శింగనమల మండ ల వ్యాప్తంగా ఇప్పటికే 19 పంచాయ తీలలోను ఉపాధిహామి పనులు నిర్వహి స్తున్నట్లు తెలియజేశారు. మండల వ్యాప్తంగా వున్న ఉపాధిహామి సిబ్బందితో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కూలీలు అడిగిన వెంటనే పనులు కల్పించాలని తెలియజేశారు. ఉపాధి కూలీలకు ఏమైనా సమస్య ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకువస్తే వారి సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని ఆయన తెలియజేశారు.

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు

## ఘన స్వాగతం

**-అనంతపురం జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి**

కూడేరు మేజర్ న్యూస్: –అనంత పురంజిల్లా, ఉరవకొండ నియోజకవర్గం, ఛాయాపురం వద్ద హంద్రీనీవా సుజలస్రవంతి కాలువ వెడల్పు పనులను ప్రారంభించేందుకు వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు



నాయుడు కు హెలి ఫ్యాడ్ వద్ద ఘన స్వాగతం పలికిన అనంతపురం టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**-వైద్యాధికారి శివకృష్ణ**



**రాప్తాడు మేజర్ న్యూస్ :** గర్భవతులకు పౌష్టికాహారం తీసుకోవడంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని గర్భవతులకు వైద్యాధికారి శివకృష్ణ సూచించారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక వైద్యశాలలు గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించి రక్త పరీక్షలు నిర్వహించారు ఈ సందర్భంగా వైద్యాధికారి శివకృష్ణ మాట్లాడుతూ వేసవి కాలంలో గర్భిణీ స్త్రీలు పళ్ళ రసాలు పండ్లు ఎక్కువగా తీసుకోవాలని డ్రై ఫ్రూట్స్ ద్వారా ఐరన్ కాల్షియం విటమిన్స్ అందుతాయని సూచించారు అనంతరం వైద్య పరీక్షల కోసం వచ్చిన 80 మంది గర్భవతులకు దాతల సహకారంతో భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఆశాలు ఏఎన్ఎంలో తదితరులు పాల్గొన్నారు.

## జవాన్ మురళి నాయక్ తల్లి తండ్రులకు పరామర్శ

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** భారత్ పాకిస్తాన్ మధ్య జరుగుతున్న యుద్ధంలో వీరమరణం పొందిన జవాన్ మురళి నాయక్ తల్లీ తండ్రులను జిల్లా బిజెపి అధ్యక్షులు శేఖర్ పరామర్శించారు. శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం గడ్డం తాండ పంచాయతీ కళ్లి తాండకు చెందిన జవాన్ మురళి నాయక్ శత్రుదేశంపై యుద్ధం



జరుగుతుండగా అమరులయ్యారు. విషయం తెలిసినా వెంటనే అయన స్వగ్రామనికి వెళ్లి వారి తల్లిదండ్రులను పరామర్శించి జవాన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. తల్లిదండ్రులకు ధైర్యం చెప్పి మీ అబ్బాయి దేశం మొత్తం గర్వించదగ్గ వీరుడని వారికి యావత్ భారతదేశం ఋణ పడి ఉంటుందని చెప్పారు. అంతేకాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మీకు అండగా ఉంటాయని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని వారి కుటుంబానికి సంఘీ భావం తెలిపారు.

## పెనుగొండ వైఎస్ఆర్సిపి

## మండల కమిటీ కార్యదర్శి నియామకం

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుగొండ నియోజకవర్గం పెనుగొండ మండల కమిటీలో కొండంపల్లి గోపాల్ రెడ్డిని మండల కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నన్ను మండల కమిటీ కార్యదర్శిగా నియమించినందుకు మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మరియు సత్యసాయి జిల్లా అధ్యక్షురాలు మాజీ మంత్రివర్యులు పెనుగొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ కృతజ్ఞత తెలియజేస్తున్నానన్నారు.



## రేషన్ కార్డు దరఖాస్తులో సాంకేతిక లోపం

**-ఇబ్బంది పడుతున్న ప్రజలు**

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 7వ తేదీ నుండి రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అయితే పెనుకొండ నగర పంచాయతీ గ్రామ సచివాలయం1 నుండి 7 గ్రామ వార్డులలో రేషన్ కార్డు దరఖాస్తుల కోసం గ్రామ సచివాలయం వద్దకు ఆన్లైన్లో అప్లై చేయడానికి ప్రజలు వెళ్తే గ్రామ సచివాలయంలో ఆన్లైన్లో సాంకేతిక లోపం వల్ల ఆన్లైన్లో అప్లైకావడం లేదని



సచివాలయం ఉద్యోగులు చెప్పడంతో నిరాశతో వెనక్కి తిరిగిన ప్రజలు, కొన్ని గ్రామ సచివాలయంలో ప్రజలు పడి కాపులు కాస్తున్నారు. అదేవిధంగా గ్రామ సచివాలయ ఉద్యోగులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని పెనుకొండ మండల తహసిల్దార్ శ్రీధర్ కు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ సి.రమేష్, కృష్ణప్ప, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంను కలిసిన ఎడిసిసి బ్యాంక్ చైర్మన్

**గార్లదిన్నె మేజర్ న్యూస్** ఉరవకొండ నియోజకవర్గం, చాయాపురంలో హంద్రీనీవా సుజల స్రవంతి పనుల పరిశీలనకు వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నీ హెలిప్యాడ్ దగ్గర మర్యాద పూర్వకంగా కలిసిన ఉమ్మడి అనంతపురం జిల్లా ఏ డీసీసీ బ్యాంకు చైర్మన్, శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటిమడుగు కేశవరెడ్డి.



## పెన్షనర్ల రీ వెరిఫికేషన్



మడకశిర మేజర్ న్యూస్: మడకశిర ఏరియా హాస్పటల్ వద్ద శుక్రవారం పెన్షనర్ల రీ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని వైద్యాధికారులు నిర్వహించారు.. ఈ వారంలో మూడవరోజు పింఛన్ల రి వెరిఫికేషన్ క్యాంప్ ను నిర్వహించామని డాక్టర్ డేవిడ్ తెలిపారు. కార్యక్రమానికి నియోజకవర్గం దాదాపు 45 మంది వికలాంగులు హాజరై తమ పింఛన్ లను డాక్టర్ డేవిడ్ ఆధ్వర్యంలో రీ వెరిఫికేషన్ చేయించుకున్నారు.. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీ మంజునాథ, వెంకటేష్, నాగమ్మ,వెల్ఫేర్ అసిస్టెంట్ లు హరీష్,చందన,డిజిటల్ అసిస్టెంట్ సునంద, పింఛన్ దారులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోండి..



రొళ్ల మేజర్ న్యూస్: అర్హులై ఉండి రేషన్ కార్డు లేని వారికి కూటమి ప్రభుత్వం చక్కటి వార్త చెప్పింది ఇంతవరకు ఎదురుచూస్తున్న వారంతా కొత్త కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని రొళ్ల తహసిల్దార్ షేక్షావలి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామ వార్డు సచివాలయాల ద్వారా కొత్త బియ్యం కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. దాంతో పాటు కుటుంబ విభజన కుటుంబ సభ్యుల పేర్ల తొలగింపు మార్పులు చేర్పులకు ప్రభుత్వం అవకాశం కలిగించిందని ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని రొళ్ల మండలంలోని ప్రజలకు ఆయన తెలియజేశారు.

## రాష్ట్రంలో పత్రికా స్వేచ్ఛకు ముప్పు

### – వైఎస్ఆర్ సీపీ అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి




మడకశిర మేజర్ న్యూస్: విజయవాడ లో సాక్షి ఎడిటర్ ఇంట్లోకి చట్ట విరుద్ధంగా చొరబడి పోలీసులు సోదాలు చేయడం రాష్ట్రంలో పత్రికా స్వేచ్ఛ హరిస్తూ పాల్పడుతున్న చర్యలు గా వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిది ఆనందరంగా రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వానికి పోలీసులకు సమాచారం కావాలన్నా ఏవైనా ఫిర్యాదులు ఉంటే చట్టబద్ధంగా న్యాయస్థానం అనుమతి తో నో, సెర్చ్ వారంటి తోను వెళ్లి సోదాలు చేయాలి కానీ వాటిని పాటించకుండా చట్ట విరుద్ధంగా దౌర్జన్యంగా సాక్షి దినపత్రిక ఎడిటర్ ఇంటి లోకీ చొరబడి సోదాలు చేయడం ప్రజాస్వామ్యంలో పత్రిక స్వేచ్ఛకు భంగం కలిగించే చర్యలని ఆయన విమర్శించారు. ఈ చర్యలను ప్రజాస్వామ్య వాదులు ఖండించాలన్నారు.. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఈ విషయంలో జోక్యం చేసుకొని పత్రిక స్వేచ్ఛను కాపాడాలని ఆనంద రంగా రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## గొంగిటిపల్లి అంగన్వాడి కేంద్రంలో కిశోర వికాసం కార్యక్రమం



లేపాక్షి, మేజర్ న్యూస్: లేపాక్షి మండలం గొంగటిపల్లి గ్రామంలో కిషోర్ వికాస సెలవుల కార్యక్రమంలో శుక్రవారం భాగంగా అంగన్వాడి కేంద్రం ఆవరణలో కిశోర వికాసం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బాల్య వివాహాలు, వలన కలిగే దుష్ట ప్రభావాలు, విద్య నైపుణ్యం, ఎదుగుదల, పోటీ తత్వం, వ్యక్తిగత, శుభ్రత, వంటి అలాగే 13 నుంచి 18 సంవత్సరాల పిల్లలకు తల్లిదండ్రులకు చిన్న వయసులో పెళ్లిళ్లు చేసుకుంటే వచ్చే ప్రమాదాలు పిల్లల భవిష్యత్తు గురించి చదువుకునే సమయంలో వచ్చే సమస్యలు యుక్త వయసులో పిల్లలు ఎలా ఎదుర్కోవాలని, యుక్త వయసు పిల్లలు 18 సంవత్సరాల తర్వాత పెళ్లి చేసుకోవాలని,12 అంశాలపై అంగన్వాడి కేంద్ర ఆవరణంలో ఉన్న బాలికలకు విపులంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జీఎం ఎస్కే ఉషశ్రీ, అంగన్వాడి కార్యకర్తలు మంజుల, రత్నమ్మ, సుజాత, పిల్లలు, గ్రామస్తులు ఇతరులు పాల్గొన్నారు.

## గౌడ్ చంద్రమ్మ మారెమ్మ విగ్రహ ప్రతిష్టాపన



గుడిబండ మేజర్ న్యూస్: మండల పరిధిలోని పలారం గ్రామంలో నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఈరలకప్ప అదేవిధంగా వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్ ను హెచ్ఆర్ హట్టి గ్రామానికి చెందిన యాదవ కులస్తులు శుక్రవారం వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హెచ్ఆర్ హట్టి గ్రామంలో నూతనంగా నిర్మించిన గౌడ్ చంద్ర మామ మారెమ్మ దేవస్థానంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహిస్తామని ఈ శుభ కార్యక్రమానికి రావాలని ఆహ్వాన పత్రిక ద్వారా వారికి యాదవ కులస్తులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో. మందలపల్లి సర్పంచ్ సి. అశ్వత్, యాదవ కులస్తులు, హెచ్ఆర్ హట్టి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నీలకంఠాపురంలో కొనసాగిన శత్రునాశ హోమాలు

### - భారత సైనికులకు శక్తిసామర్థ్యలు ప్రసాదించాలని పూజలు - కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి



మడకశిర,మేజర్ న్యూస్ : పాకిస్తాన్ ఉగ్రవాదుల స్తావరాలపై ఆపరేషన్ సిందూర్ పేరిట భారత సైన్యం దాడులు విజయవంతం పట్ల నీలకంఠాపురంలోని దేవస్థానములలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన శత్రునాశ హోమాలు మూడవ రోజైన శుక్రవారం కూడా కొనసాగించారు. పాకిస్తాన్ ఉగ్రవాదులను మట్టికరిపించిన భారత వీర జవాన్లకి ఆ భగవంతుడు శక్తి సామర్థ్యలు ప్రసాదించాలని రఘువీరారెడ్డి ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ సందర్భంగా రఘువీరా మాట్లాడుతూ, భారత దేశ పౌరులపై ఇతర దేశస్తులు తాకలంటే వారి గుండెల్లో రైళ్లు పరుగెత్తేల గడగడ లాడిస్తున్న భారత సైనికుల సాహసం హర్షించదగ్గ విషయం అన్నారు. భారత. సైనికులకు అన్ని విధాలుగా అంతా మంచి జరగాలని,దేవస్థానములలో శత్రునాశ హోమాలు,ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆగమా ప్రవీణులు అమరాపురం నరసింహ బట్టర్,మడకశిర హరి స్వామి, దేవస్థానములు ప్రధాన అర్చకులు శ్రీనివాస్,నరేష్ బట్టర్, అమరాపురం హరీష్ బట్టర్, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా నరసింహమూర్తి ఎన్నిక



హిందూపురం మేజర్ న్యూస్: జిల్లా కేంద్రంలోని పుట్టపర్తి సిపిఐ కార్యాలయం నందు శుక్రవారం ఏఐఎస్ఎఫ్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ నాయకులు వేమయ్య యాదవ్, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వలరాజు, నాసర్ జి ముఖ్య అతిథులుగా హాజరు కావడం జరిగింది. ఈ సమావేశంలో శ్రీ సత్య సాయి జిల్లా నూతన ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా నరసింహమూర్తి ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరసింహమూర్తి మాట్లాడుతూ భవిష్యత్తు రాబోయే రోజుల్లో కూడా విద్యార్థుల సమస్యల పరిష్కారానికి, ఏఐఎస్ఎఫ్ సంఘం బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా జిల్లా అధ్యక్ష పదవికి ఎంపిక చేసి సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

## నూతన అయ్యప్ప స్వామి దేవాలయాన్ని దర్శించుకున్న ఎంపీపీ సునీత



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని తాడిపత్రి జాతీయ రహదారి పక్కన నూతనంగా నిర్మించిన శ్రీ హరిహర అయ్యప్ప స్వామి దేవాలయం ప్రారంభోత్సవం, స్వామి విగ్రహం ప్రతిష్ట కార్యక్రమంలో ఎంపీపీ దాసరి సునీత దంపతులు శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా శబరిమల దేవాలయం ప్రధానార్చకులు బ్రహ్మ దత్త కంటారు స్వామి ఆశీర్వాదం కుటుంబ సమేతంగా తీసుకున్నారు.

## గర్భిణుల ఆకలి తీర్చడం పూర్వ జన్మపుణ్యం..

### – లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం రమానందన్

లేపాక్షి, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి వారం జరిగే పరీక్షలకు విచ్చేసిన గర్భిణీలకు రమామణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ అధినేత, సమాజ సేవకులు,లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ శుక్రవారం మధ్యాహ్నం దాదాపు 60 మంది మహిళలకు ఉచితంగా పౌష్టికాహారం అందజేశారు. ప్రతివారం లాగే యథావిధిగా నిర్వహించడం జరిగింది. కరణం రమానందన్ గర్భిణీ లకు భోజనం ఉచితంగా అందజేయడం నా అదృష్టం అని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర డాక్టర్లు, వైద్య సిబ్బంది, గర్భిణీలు, చైర్మన్ మిత్ర మండలి పాల్గొన్నారు.



## లక్క సముద్రం పంచాయతీ పరిధిలో కిశోరి వికాసం



తలుపుల, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని లక్క సముద్రం పంచాయతీ పరిధిలోని శుక్రవారం కిశోరి వికాసం సమ్మర్ క్యాంప్ లో భాగంగా మండల వ్యాప్తంగా అంగన్వాడి కేంద్రాల్లో కిశోరి వికాస కార్యక్రమం నిర్వహిం చారు. అంగన్వాడి కార్యకర్తలు మాట్లాడుతూ బాలికలకు ఎదురయ్యే సమస్యలపై బాల్య వివాహంతో కలిగే అనంతలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వా మ్యం కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు శైలజ, రమాదేవి, గోవిందమ్మ, కృష్ణమ్మ, శకుంతల, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను అరికట్టేందుకు కృషి చేయాలి..

### – సిడిపిఓ జయంతి

తనకల్లు, మేజర్ న్యూస్ : బాల్యవివాహాల అరికట్టే అందుకు ప్రతి ఒక్కరూ భాగస్వా ములు కావాలని నల్లచెరువు ప్రాజెక్టు సిడిపిఓ జయంతి పేర్కొన్నారు. మండలంలోని లక్ష్మీనాయక్ తండా, దేవలంతాండా, తనకల్లు-5 అంగ న్వాడి కేంద్రాల్లో శుక్రవారం ఐసీడీఎస్ సూపర్వైజర్ జయమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కిషోరి వికాసం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపిఓ జయమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ కిషోర్ బాలికలు విద్యతోపా టు దృఢత్వం, అంకితభావంతో ముందుకు సాగాల న్నారు. గ్రామంలో డ్రాప్ ఔట్స్ ఉండకూ డదని, బాల్య వివాహా లు జరగకూడదని, ఆడ బిడ్డల అభివృద్ధికి ఆటంకం కలిగించ కుండా ఉండాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించా రు. మాతా శిశు మరణాలు జరగకుం డా ఉండాలన్నదే ముఖ్య లక్ష్యం అని ఈ విషయంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ పెట్టాలని కార్యకర్తలకు సూచిం చారు. అంతేకాకుండా బాల్య వివాహాల వలన కలిగే అనర్థాల గురించి తెలియజేసి వారితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ప్రవీదుల్లో ర్యాలీ నిర్వహించి పలు నినాదాలు చేశారు. ఈ కార్యక్ర మంలో అంగన్వాడి కార్యకర్తలు కె.వి రామా, అంజనమ్మ, పద్మ, కిషోర్ బాలికలు తల్లులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా శేషం మహేంద్ర



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా ఏఐఎస్ఎఫ్ జిల్లా సమావేశం పుట్టపర్తి లో జరిగింది. ఈ సమావేశంలో నల్లమాడ ప్రాంతానికి చెందిన శేషం మహేంద్ర ఏఐఎస్ఎఫ్ కదిరి పట్టణ జూనియర్ కళాశాల కార్యదర్శి గా, కదిరి నియోజకవర్గ కార్యదర్శి గా, జిల్లా ఉపాధ్యక్షులు గా, జిల్లా అధ్యక్షుడిగా , బాధ్యతలు నిర్వహించి శ్రీ సత్యసాయి జిల్లా ప్రధాన బాధ్యతలైన జిల్లా ఏఐఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి గా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. శేషం మహేంద్ర మాట్లాడుతూ జిల్లా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటానికి సన్నద్ధం అవుతానని తెలిపారు. జిల్లా లో నూతన ప్రభుత్వ యూనివర్సిటీ, ఇంజనీరింగ్, మెడికల్ కళాశాల లు సాదించేందుకు పోరాటానికి సన్నదం అవుతానన్నారు. తన ఎన్నికకు సహకరించిన సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.






# విమానాశ్రయంలో ముఖ్యమంత్రికి ఘన స్వాగతం..

పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి విమానాశ్రయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం శుక్రవారం మధ్యాహ్నం 12:05 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక విమానం ద్వారా శ్రీ సత్య సాయి విమానాశ్రయానికి ఆయనకు రాష్ట్ర మంత్రులతో పాటు, ఎమ్మెల్యేలు, ఎంపీ, జిల్లా అధికారులు స్వాగతం పలికారు. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టీజీ భరత్, హిందూపురం ఎంపీ పార్థసారథి, స్థానిక ఎమ్మెల్యేలు పల్లె సింధూర, ఎమ్మెస్ రాజు, కందికుంట వెంకటప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ గుండుమల్ల తిప్పే స్వామి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, హిందూపురం మున్సిపల్ చైర్మన్ రమేష్ బాబు, జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఎస్పి రత్న, ఆర్డీవో సువర్ణ, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అంజనప్ప,వివిధ పార్టీ నాయకులు, ఇతర ప్రజా ప్రతినిధులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు. 12:05 గంటలకు ప్రత్యేక విమానం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీ సత్యసాయి విమానాశ్రయంకు చేరుకొని 10 నిమిషాల పాటు జిల్లా నాయకులు, అధికారులతో మాట్లాడిన అనంతరం ఆయన ప్రత్యేకత గుండా వజ్రకరూరు మండలం కు వెళ్లారు. దేశంలో యుద్ధ వాతావరణం నెలకొన్న సమయంలో పోలీసులు విమానశ్రయం తో పాటు సమీప ప్రాంతాలలో విస్తృత బందోబస్తు ఏర్పాటు చేశారు. అనుమతి లేకుండా విమానాశ్రయం పరిసర ప్రాంతాలలోకి ఎవరిని అనుమతించలేదు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# వీర జవాన్ మృతి చాలా బాధాకరం

- జవాన్ ఇంటికి వెళ్లి నివాళులు అర్పించిన మంత్రి సవిత
- చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు - వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన మంత్రి
- రూ.5 లక్షల చెక్కు అందజేత




**అనంతపురం మేజర్ న్యూస్ :** ఆపరేషన్ సింధూర్ లో భాగంగా పాకిస్తాన్తో జరుగుతున్న యుద్ధంలో భారత జవాన్ మురళి నాయక్ వీరమరణం పొందారు. శుక్రవారం తెల్లవారుజామున ఇండియా పాకిస్తాన్ బోర్డర్లో జరిగిన కాల్పుల లో సత్యసాయి జిల్లాలోని పెనుగొండ నియోజకవర్గంలోని గోరంట్ల మండలం పులగుంట్ల పల్లి తండా గ్రామానికి చెందిన మురళి నాయక్ వీరమరణం పొందారు. దీంతో విషయం తెలుసుకున్న రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత శుక్రవారం సాయంత్రం మురళి నాయక్ ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె కూడా జవాన్ మృతికి కన్నీటి పర్యంతం తో నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ఆమె భరోసాని కల్పించారు. మురళి నాయక్ తల్లి తండ్రులతో ఆమె మాట్లాడి వారి కుటుంబానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అండగా ఉంటాయని భరోసా అందించారు. ఈ సందర్భంగా ఆమె వారి కుటుంబానికి తక్షణ సహాయం క్రింద 5 లక్షల చెక్కును అందజేశారు. వీర జవాన్ మృతి చెందడం చాలా బాధాకరమని ఆమె ఆవేదనను వ్యక్తం చేశారు. వీర జవాన్ సేవలను యావత్ ప్రపంచం గుర్తిస్తుందని ఆమె తెలిపారు. వారి కుటుంబానికి తాము ఎప్పుడూ అండగా నిలుస్తామన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబుకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే కందికుంట



కదిరి, మేజర్ న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకోవడం జరిగింది. విమానాశ్రయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు సత్యసాయి జిల్లా లోని ఎమ్మెల్యేలు, ఎంపీ, ఇతర ప్రజాప్రతినిధులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

## తలుపుల ఎంపీడీవోగా నసీమా



తలుపుల, మేజర్ న్యూస్ : తలుపుల మండలం ఎంపీడీవో గా కే. నసీమా శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. గతంలో ఆమడగూరు, తలుపుల మండలాల ఈవో పిఆర్డిగా విధులు నిర్వహించడం జరిగింది. పదోన్నతి పై ఉన్నతాధికారులు తలుపుల మండలం ఎంపీడీవో గా నియమించడం జరిగింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎంపీడీవోగా నసీమా బాధ్యతలు చేపట్టారు. మండల అభివృద్ధి తో పాటు వేసవిలో తాగునీటి సమస్య, ప్రజా సమస్యలపై పరిష్కారానికి కృషి చేస్తానని, మండల ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎంపీడీవో తెలిపారు.

## పద్మశాలి భవన్‌కు స్థలం కేటాయించండి

- ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజ్ఞప్తి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా కేంద్రం సమీపంలో పద్మశాలి భవన్ కు స్థలం కేటాయించి నిధులు మంజూరు చేయాలని శుక్రవారం జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉరవకొండ నియోజకవర్గం చాయాపురం గ్రామం వద్ద హెలిప్యాడ్ ప్రాంగణంలో రాష్ట్ర పద్మశాలి సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మి నరసింహులు మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో లక్షకు పైగా జనాభా కలిగిన పద్మశాలీలకు సమావేశాలు,కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ప్రభుత్వం స్థలం కేటాయించి, నిధులు మంజూరు చేయాలని కోరారు.

## వీర జవాన్ మురళి నాయక్‌కు ఘన నివాళి

### పురంలో ఎన్డీఏ కూటమి నాయకులు కొవ్వొత్తుల ర్యాలీ




హిందూపురం మేజర్ న్యూస్: - భారత్, పాకిస్తాన్ మధ్య జరిగిన యుద్ధం లో దేశం కోసం వీర మరణం పొందిన సత్య సాయి జిల్లా ,గోరంట్ల మండలం, పుట్టగుండ్లపల్లి తాండా కు చెందిన శ్రీరామ్ నాయక్ కుమారుడు మురళి నాయక్ మన దేశం కోసం వీర మరణం పొందారు. వారి పవిత్ర ఆత్మ శాంతి , సద్గతిని పొందాలని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి నాయకులు శుక్రవారం స్థానిక అంబేద్కర్ సర్కిల్ నందు వీర జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ ,టీడీపీ సత్య సాయి జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట ఆంజినప్ప మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీర జవాన్ మురళి నాయక్ కుంటుంబానికి దేశ ప్రజలందరూ అండగా ఉన్నారని, మురళీ నాయక్ వీర మరణం దేశానికి ఎంతో గర్వకారణమని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపినారు. అనంతరం మానవహారంగా ఏర్పడి, అంబేద్కర్ సర్కిల్ నుండి సద్భావన్ సర్కిల్ వరకు క్రొవ్వోతులతో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, టీడీపీ సీనియర్ నాయకులు, టిడిపి కార్యకర్తలు, జనసేన నాయకులు, బీజేపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మిడ్ పెన్నార్ కాలువ ఆధునీకరణ కోసం ముఖ్యమంత్రి చంద్రబాబుకు, జలవనరుల శాఖ మంత్రికి వినతి పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

గార్లదిన్నె మేజర్ న్యూస్ : ఉరవకొండ నియోజకవర్గం లో హంద్రీనీవా తొలిదశ ప్రధాన కాలువ వెడల్పు పనులు పరిశీలించేందుకు జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గంలోని అనేక సమస్యలను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లిన నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ముఖ్యంగా మిడ్ పెన్నార్ కాలువ ఆధునీకరణ నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కి మరియు నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కి వినతి అందజేశారు. మిడ్ పెన్నారు కాలువ ఆధునికరణ చేసి, సాగునీరు సక్రమంగా పారేందుకు కృషి జరిగితే, పుష్కలంగా పంటలు పండేందుకు వీలవుతుందని తెలిపారు. నియోజకవర్గ సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు , మంత్రి నిమ్మల రామానాయుడు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు.



## ఛాయాపురంలో
# సీఎం పర్యటన దృశ్యమాలిక


























## షాదీమహల్ సమస్యకు పరిష్కారం చూపండి...

పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి పట్టణంలోని షాదీ మహల్ సమస్యకు పరిష్కారం చూపాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ముస్లిం మైనారిటీ విభాగపు కార్యదర్శి మహమ్మద్ రఫీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కోరారు. శుక్రవారం శ్రీ సత్యసాయి విమానాశ్రయంలో ముఖ్యమంత్రిని కలిసిన మహమ్మద్ రఫీ వినతిపత్రం అందజేశారు. 2014-19 మధ్యన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో పుట్టపర్తిలో షాదీప్ మహల్ భవన నిర్మాణానికి 1.35 కోట్ల రూపాయలు మంజూరు చేశారని, దాదాపు కోటి రూపాయలతో భవన నిర్మాణం ఇతరత్రా పనులు పూర్తి చేశామని, వైకాపా అధికారంలోకి వచ్చాకా షాది మహాల్ నిర్మాణ పనులు ఆగిపోయాయన్నారు. షాది మహల్ నిర్మాణ పనులకు మరో 55 లక్షలు మంజూరు చేస్తే పనులు పూర్తి అవుతాయని, షాది మహల్ లో కి వెళ్లడానికి సిమెంటు రహదారితో పాటు ప్రహరీ గోడ నిర్మాణం, మరుగుదొడ్లు, భూగర్భ డ్రైనేజీ పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ పనులు పూర్తి అయితే పేద కుటుంబాలు ఇక్కడ వివాహాలతో పాటు ఇతర శుభకార్యాలు చేసుకోవచ్చని, నిధుల విడుదలకు అధికారులకు ఆదేశాలు జారీచేయాలని వినతిపత్రంలో కోరారు.

## డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

లేపాక్షి ,మేజర్ న్యూస్: వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, సంచాలకులు విజయవాడ వారి ఆదేశాల మేరకు మెగా డీఎస్సీ పరీక్షల కొరకు ఆన్లైన్ ద్వారా త్వరలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ పరీక్షలో అర్హత సాధించిన వారికి శ్రీ సత్య సాయి జిల్లా వాసులకు మాత్రమే బి.సిలు ఈ డబ్ల్యూ ఎస్ కేటగిరీలకు చెందిన అభ్యర్థుల నుండి మెగా డి.యస్.సి. పరీక్షల కొరకు ఉచిత ఆన్-లైన్ శిక్షణ కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. టెట్ నందు ఉత్తీర్ణులైన వారు అర్హులు టెట్ పరీక్షల మార్కుల ఆధారంగా ఎంపిక చేయడం జరుగుతుంది. మెగా డి.ఎస్.సి. ఆన్-లైన్ ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తు చేసుకునేవారు టెట్ పరీక్షలో అర్హత సాధిం.చిన మార్కుల పత్రం, నేటివిటీ పత్రం, కుల ధృవీకరణ పత్రము, ఆదాయ ధ్రువీకరణ పత్రం ఆధార్ కార్డు 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జతపరచి వెనుకబడిన తరగతుల శ్రీ సత్యసాయి జిల్లా సంక్షేమ సాధికారిత అధికారి కార్యాలయంలో దరఖాస్తు అందజేయాలన్నారు. దరఖాస్తు పత్రాలను ఈ కార్యాలయం నుండి పొందవచ్చు.మరిన్ని వివరాలను నేరుగా కార్యాలయంలో , ఫోన్ నెంబర్ 9392141545 నందు సంప్రదించ గలరని శ్రీ సత్య సాయి జిల్లా.వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారత అధికారిని ఎస్. నిర్మలా జ్యోతి తెలియజేశారు.

## కుంచిటిగర కల్యాణ మండపంలోని ప్రధాన ద్వారం, గడపకు ప్రత్యేక పూజలు

**- అధ్యక్షులు అనంతరాజు**



మడకశిర,మేజర్ న్యూస్ : కుంచిటిగ సంఘం ఆధ్వర్యంలో మడకశిర పట్టణ సమీపంలోని, బేగార్లపల్లి క్రాస్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న కుంచిటి గర సముదాయ భవనం,కల్యాణ మండపం నకు శుక్రవారం సంఘం అధ్యక్షులు బి అనంతరాజు ఆధ్వర్యంలో శుక్రవారం అర్చకులు ప్రధాన ద్వారం, గడపకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుంచిటిగ సంఘము జాయింట్ సెక్రటరీ చౌడప్ప, ట్రెజరర్ ఎం. రంగనాథ్, డైరెక్టర్లు,ఎల్ఐసి రాజు, జయరామి రెడ్డి, భరత్, సి.సి గిరి బి.కాంతారాజు, నాయకులు రంగనాథ్,బి. రాయాపురం నరసేగౌడ్, రాళ్లపల్లి నారాయణ్ గౌడ్, కాలువేపల్లి రాజన్న, కదిరే పల్లి సర్పంచ్ తనయుడు నరసింహమూర్తి, అర్.అనంతపురం నరసే గౌడ్ , చిన్న మల్లప్ప , రామచంద్రప్ప , తదితరులు నియోజకవర్గగ కుంచిటిగర కులభాందవులు పాల్గొన్నారు.

## ఉచిత డీఎస్సీ కోచింగ్‌పై దరఖాస్తుల కు ఆహ్వానం

మడకశిర మేజర్ న్యూస్: రాష్ట్ర బీసీ సంక్షేమ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత డిఎస్సి శిక్షణ కోసం టెట్ పాసైన బీసీ, ఓబీసీ అభ్యర్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని బీసీ హాస్టల్ వార్డెన్ వెంకటేష్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలతో సత్య సాయి జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అభ్యర్థులు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు సత్యసాయి జిల్లా వాసులై ఉండాలన్నారు. మరిన్ని వివరాలకు మోర్ బాగల్ బిసి హాస్టల్ వార్డెన్ వెంకటేష్ (9581714311) ను సంప్రదించలన్నారు.

# పాఠశాలల పరిరక్షణకై నడుం కట్టిన ఏపీటీఎఫ్..

- దశల వారి ఆందోళనలో రెండవ దశ...
- జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా... అధ్యక్షత వహించిన ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్...
- సమస్యలు పరిష్కారమయ్యేవరకు ఆందోళనలు విరమించబోము... జిల్లా కార్యదర్శి సిరాజుద్దీన్ అల్టిమేటం...






**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : పాఠశాలల పరిరక్షణకై ఏపీటీఎఫ్ నడుం బిగించింది. దశల వారి ఆందోళనలో భాగంగా రెండవ దశలో శుక్రవారం అనంతపురం జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమాన్ని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ రాయల్ అధ్యక్షతన నిర్వహించారు. సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఉద్యమాన్ని విరమించబోమని జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజుద్దీన్ అల్టిమేటం ఇచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ సిరాజుద్దీన్ రాష్ట్ర కార్యదర్శి జి పాతి రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ఈనాడు విద్యారంగం తీవ్ర ఒత్తిడికి గురవుతుంది. దశాబ్దాల నుండి అమలులో ఉన్న గ్రామీణ పట్టణ ప్రాంతాలలోని ప్రాథమిక పాఠశాలల వ్యవస్థకు విఘాతం కలుగుతున్నది. ఫౌండేషన్ పాఠశాలల పేరుతో ప్రాథమిక పాఠశాలల స్థానంలో ఒకటి రెండు తరగతులకు మాత్రమే పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నారు. తొమ్మిది రకాల పాఠశాలల కోసం ప్రభుత్వం పథక రచన చేస్తుంది. ఒక్కొక్క రకమైన పాఠశాలలో ఒక్కొక్క విధంగా అశాస్త్రీయ పద్ధతిలో ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తిని పాటిస్తుంది. ప్రాథమికోన్నత పాఠశాల ఉన్నత పాఠశాలలో కూడా శాస్త్రీయ పద్ధతిలో ఉపాధ్యాయులను నియమించవలసిన ఆవశ్యకత ఉందని తెలియజేశారు. ఇటువంటి చర్యలను రాష్ట్ర ప్రభుత్వం మానుకోకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలియజేశారు. పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రఘురామిరెడ్డి, పూర్వ రాష్ట్ర కార్యదర్శి బి. నర్సింహులు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు ఉద్యోగులు గత కొన్ని సంవత్సరాలుగా ఆర్థిక సమస్యలు పరిష్కారం కాక ఆందోళన చెందుతున్నారు. 12 వ పి ఆర్ సి కమిషన్ నియామకం, మధ్యంతర భృతి, 3 పెండింగ్ డిఏల మంజూరులో తీవ్ర జాప్యం మొదలైన విషయాల పట్ల ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ మూడు దశల పోరాట కార్యక్రమానికి పిలుపునిచ్చింది. రెండవ దశ పోరాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మూడవ దశలో భాగంగా రాష్ట్రస్థాయిలో విజయవాడలో ఈనెల 14న ధర్నా కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు.

కార్యక్రమంలో జిల్లా సబ్ కమిటీ సభ్యులు దేశాయి నాగరాజు, డేనియల్, మోహన్ రెడ్డి, రామాంజనేయులు, సతీష్ కుమార్, సుభద్ర, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సర్దార్ వలి, రాష్ట్ర కౌన్సిలర్లు వెంకటరమణ, శ్యాం, రవి, కృష్ణ, లక్ష్మీ ప్రసాద్, ప్రేమావతి, అంజలి దేవి, జిల్లా ఆడిట్ కన్వీనర్ వన్నప్ప, జిల్లా జీవో కమిటీ కన్వీనర్ బాల రామ్మోహన్, నాయకులు ఎన్ ఓబులేసు, పట్నం శ్రీనివాసులు, నాగభూషణం, గోరంట్ల శ్రీనివాసులు, సూర్యనా రాయణ, రామచంద్ర, ప్రదీప్ కుమార్, రంగనాయకులు, ఆదినారాయణ రెడ్డి ఎల్లప్ప సయ్యద్ భాష తిప్పేస్వామి బి కే ఎస్ శ్రీనివాసులు హనుమంతు అడవి రాజు కలీం భాగ్యరాజు పాండురంగ జాఫర్ గోపాల్ రెడ్డి తిప్పే స్వామి మదన్మోహన్ లక్ష్మీనారాయణ పవన్ చిదంబరయ్య ఈశ్వరయ్య రామ్మూర్తి ఆది రాజేష్ హరి హరినాథ్ ఫక్రుద్దీన్ శ్రీ వర్ధన్ రాజేష్ ఇలియాస్ నస్రుల్లా పులికొండ గురు ప్రసాద్ మహబూబ్ బాషా రంగా నాయుడు మధుసూదన్, 300 మంది కార్యకర్తలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సెక్యూరిటీగార్డులు, స్వీపర్లకు వేతనాలు సకాలంలో జమ చేయిస్తున్నాం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : సత్య సాయి జిల్లా అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులు, స్వీపర్లకు సకాలంలో వేతనాలు జమ చేయిస్తున్నామని సేవా సుప్రీం ఏజెన్సీ సత్య సాయి జిల్లా మేనేజరు బంగి ఓబులపతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. అయితే కొన్ని రోజులుగా సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపులలో సెక్యూరిటీ గార్డులు, స్వీపర్లకు వేతనాలు సకాలంలో ఇవ్వడం లేదని, పిఎఫ్ ,ఈఎస్ఐ చెల్లించడం లేదని పదేపదే వైరల్ చేస్తున్నారని....నిజంగా కార్మికులకు వేతనాలు, ఏదైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకొస్తే ఏజెన్సీ ఎండి ల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని తెలిపారు. మహిళ సెక్యూరిటీ గార్డులకు, స్వీపర్లకు ఏజెన్సీ యాజమాన్యం ప్రసూతి సెలవులు మంజూరు చేస్తుందని, అయితే కార్మికులు వీక్లీ ఆఫ్ సెలవు ఇవ్వాలని అడుగుతున్నారని... అయితే ఈ సమస్య డిఎం గా తన పరిధిలో లేదని... ఏజెన్సీ యాజమాన్యం చేతుల్లో ఉందని... తాను కూడా ఈ విషయాన్ని ఏజెన్సీ ఎండీ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ నెంబర్లు కూడా అందరికీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అయితే ఏజెన్సీ జిల్లా స్థాయిలో ఏ పాఠశాలలో సెక్యూరిటీ గార్డు, స్వీపర్లు చేరాలన్న వేల రూపాయలు డబ్బులు ఇస్తేనే పోస్ట్ ఇస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నా రని... తాను సత్య సాయి జిల్లా డిఎం గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఎక్కడైనా డబ్బులు తీసుకున్నామని ఆధారాలతో నిరూపించాలన్నారు. సత్యసాయి జిల్లాలో పనిచేసే సెక్యూరిటీ గార్డులు, స్వీపర్లకు ఎక్కడైనా ఏదైనా సమస్య ఉన్న, అన్యాయం జరిగి ఉంటే దళిత సంఘాలు గాని, కార్మికులు గాని నేరుగా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానని బంగి ఓబులపతి తెలియజేశారు.

# రేషన్ డీలర్‌ను వెంటనే నియమించాలని సిపిఐ ధర్నా..

**- రేషన్ కార్డు దారులందరికి బియ్యం అందించండి**



నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో రేషన్ సరుకులు లబ్దిదారులకు సక్రమంగా అందించాలని డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని నడిమిదొడ్డి గ్రామంలో డీలర్ లబ్దిదారులకు సక్రమంగా రేషన్ బియ్యం అందించడం లేదల దీంతో లబ్దిదారులు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసమూర్తికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి సాకే గంగాధర్ మాట్లాడుతూ నడిమిదొడ్డి గ్రామంలో 650 రేషన్ కార్డులు ఉండగా కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి తెలుగుదేశం పార్టీ అధిపత్యపు పోరులో డీలరును నియమించక పోవడంతో ప్రభుత్వ అధికారులు వీఆర్వో చేత స్టోర్ బియ్యం ప్రజలకు అందిస్తున్నారని తెలియజేశారు. 650 రేషన్ కార్డులలో 250 లేదా 300 కార్డులకే స్టోర్ బియ్యం అందిస్తున్నారని విమర్శించారు. ఈవిషయంపై అధికారులకు ఏన్నిమార్లు ఫిర్యాదు చేసిన అధికారులు స్పందించక పోవడంతో ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.వెంటనే ప్రభుత్వం తగు చర్యలు తీసుకుని రేషన్ కార్డు దారులందరికి రేషన్ బియ్యం,సరుకులు అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు నాగరాజు, సుధాకర్, పెద్ద పెద్దయ్య, నారాయణప్ప, నాగిరెడ్డి, నరేందర్ రెడ్డి, నాగమణి, సురేష్, ఎర్రినాగప్ప, రమేష్, నాగిరెడ్డి, చంద్ర, లక్ష్మక్క, నాగలక్ష్మి, ఈశ్వరమ్మ, నడిమిదొడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## తల్లిని మించిన దైవం లేదు.. తల్లిని గౌరవించడమే మన సంప్రదాయం

**- సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా మాతృ దినోత్సవం**

**- సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయి కుమార్**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : సృష్టి లో తల్లికి మించిన దైవం లేదని అటువంటి తల్లిని గౌరవించడం సనాతన ధర్మం మనకు నేర్పిన సంప్రదాయం అని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయి కుమార్ అన్నారు. ఈ సందర్భంగా సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయి కుమార్ మాట్లాడుతూ భగవంతుడు సైతం తల్లి ప్రేమ ను ఆస్వాదించడానికి రాముడిగా, కృష్ణుడిగా, వివిధ దేవత రూపాలలో తల్లి గర్భం నుండి ఉద్భవించి ఆ మాతృత్వ ప్రేమను అశ్వదించారు. కాని ప్రస్తుత పరిస్థితులలో ఆధునిక సంప్రదాయం పేరుతో, సంపాదన మోజులో పడి తల్లితండ్రులను నిర్లక్ష్యం చేస్తున్నారని అటువంటి తల్లితండ్రులను చిన్నతనం నుండి గౌరవించే అలవాటును, సంప్రదాయాన్ని పెంపొందించాలనే సద్దుదేశంతో మరియు బాబా బిడ్డలు (అనాథలు) కూడా తల్లి ప్రేమ గురించి తెలియాలనే ఉద్దేశంతో వారి చేతుల మీదుగా మాతృ మూర్తులకు పాద పూజ, పంచ మాతృక పూజ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించమని చిన్మయ మిషన్, అనంతపురం శాఖ వారి సహకారంతో తపోవనం లోని చిన్మయ జగదీస్వరలాయంలో నిర్వహించమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాతృ మూర్తులు అరుణ,కవిత,వాణి, సాయి ట్రస్ట్ సభ్యులు రాఘవేంద్ర, నారాయణ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## అమర సింధూరుడు మురళి నాయక్‌కు జోహార్లు...

**- జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్**




అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఆపరేషన్ సింధూర్ లో భాగంగా భారత్ పాకిస్తాన్ మధ్య జరిగిన సరిహద్దు కాల్పులలో వీర మరణం పొందిన అమర సింధూరుడు మురళి నాయక్ వీరమరణాన్ని భారతజాతి ఎన్నటికీ మరవదని జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్ అన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా గోరంట్ల మండలం పుట్టగుండ్లపల్లి తండా శ్రీరామ్ నాయక్ కుమారుడు అనంతపురం శ్రీవాణి డిగ్రీ కళాశాలలో చదువుకున్నాడని, ఎన్సిసి లో ఉన్నప్పటి నుంచే ఆయన దేశం పట్ల ఎంతో అంకితభావం భక్తిని పెంపొందించుకున్నారన్నారు. దేశాన్ని రక్షించుకొనే క్రమంలో పాకిస్తాన్ సైనికుల తూటాలకు ఎదురొడ్డి తన ప్రాణాలను అర్పించిన మురళి నాయక్ అమరుడని.. ఆయన సేవలను యావత్ భారత జాతి తో పాటు జనసేన ఎప్పటికీ మననం చేసుకుంటుందని ఆయన కుటుంబానికి జనసేన పార్టీ తరపున సంపూర్ణ సంఘీభావం తెలుపుతున్నట్లు భవాని రవికుమార్ అన్నారు.

## వడ్డీ కట్టించుకొని పంట రుణాలు రెన్యువల్ చేయాలి

**- బ్యాంకు మేనేజర్ డి. శ్రీనివాసులు రెడ్డికి వినతి**

తనకల్లు, మేజర్ న్యూస్: మండలం కొక్కంటి క్రాస్ లో ఉన్న యూని యన్ బ్యాంక్ నందు రైతు సంఘం నాయ కులు జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లం మహదేవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య, గౌరవ అధ్యక్షులు సూర్యనారాయణ రెడ్డి బ్యాంకును సందర్శిం చారు. యూనియన్ బ్యాంకు మేనేజర్ తో సంప్రదింపులు జరిపారు. రైతులు అసలు, వడ్డీ చెల్లిస్తేనే రెన్యువల్ చేస్తామని ఫీల్డ్ ఆఫీసర్ రైతులకు తెగేసి చెప్పడంతో రైతు సంఘం నాయ కుల దృష్టికి రైతులు సమస్యను తీసుకు పోయారు. వెంటనే సత్యసాయి జిల్లా రైతు సంఘం జిల్లా కమిటీ తనకల్లు మండలంలోని కొక్కం టి క్రాస్ యూనియన్ బ్యాంకు నందు చేరు కొని బ్యాంక్ మేనేజర్ డి శ్రీనివాసులు రెడ్డి తో సంప్రదింపులు జరిపి రైతులు అష్ట కష్టాలు పడుతున్నారు. ఒకవైపు కరువు మరోవైపు అనావృష్టి రైతాంగం మొత్తం కట్టి రెన్యువల్ చేసుకునే పరిస్థితుల్లో రైతులు లేరు కాబట్టి బ్యాంకు అధికారులు సహక రించి వడ్డీ కట్టించు కుని రెన్యువల్ చేయాలని సూచనలు ఇచ్చారు. ఈ మేరకు రీజినల్ బ్యాంక్ మేనేజర్ సరోజ్ ఠాకూర్ తో జిల్లా కార్యదర్శి మహాదేవ్, కమతం కాటమయ్య మాట్లాడిన తర్వాత వడ్డీ కట్టించుకోవ డానికి ఒప్పుకున్నారు. అందులో భాగంగా రైతులు హర్షం వ్యక్తం చేశారు. రైతులు సకాలంలో రెన్యువల్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు చౌడప్ప యాదవ్, రైతు సంఘం మండల కార్యదర్శి ఇక్బాల్ , సిపిఐ మండల కార్యదర్శి రెడ్డప్ప, తదితరులు పాల్గొన్నారు.

## వీర జవాన్ మురళి నాయక్ మృతికి సిపిఎం సంతాపం

**- కొవ్వొత్తుల ర్యాలీతో నివాళి**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: భారత దేశం -పాకిస్థాన్ ఆపరేషన్ సిందూర్ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన తెలుగు వీర జవాన్ మురళి నాయక్ మృతికి సిపిఎం ప్రగాడ సంతాపాన్ని తెలిపిం ది. సిపిఎం నగర కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం అనంతపురం జిల్లా కేంద్రంలోని టవర్‌క్లాక్ సర్కిల్ వద్ద కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి మురళి నాయక్ చిత్రపటానికి పూల మాలలతో నివాళులు అర్పించారు. సిపిఎం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.నాగేంద్రకుమార్, నగర కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటనారాయణ, వలి, ప్రకాష్, ముత్తుజా తదితరులు హాజరై మురళి నాయక్ మృతికి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యుద్ధ భూమిలో పాకిస్తాన్ సైన్యం జరిపిన కాల్పులకు ఎదురొడ్డి ప్రాణాలు అర్పించిన మురళి నాయక్ ప్రాణ త్యాగాన్ని భారతదేశం మరిచిపోదన్నారు. శత్రువులతో పోరాడిన జవాన్ మురళి నాయక్ ధైర్య సాహసాలు ఆదర్శనీయం అన్నారు. దేశం కోసం ప్రాణాలు లెక్క చేయకండా చేసిన పోరాటానికి జోహార్లు అర్పించారు. అతి చిన్న వయసులోనే ప్రాణాలు కోల్పోవడం ఆ



కుటుంబానికి తీరని లోటు అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా, గోరంట్ల మండలం, తల్లి తాండ గిరిజన బంజారా కుటుంబంలో జన్మించిన మురళి నాయక్ ఆర్మీలో చేరి తన వంతు సేవలు అందించారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మురళి నాయక్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. మురళి నాయక్ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. వీర జవాన్ త్యాగం వృధా కాదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రాజు, ఎన్టీఆర్.శీనా, ఆదినారాయణ, ఆజాం, నాగరాజు, శంషాద్, పిటిసి వాకర్స్ అసోసియేషన్ నాయకులు శివ ప్రసాద్, చంద్రమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వీర జవాన్ మురళి నాయక్‌కు ఎంఈఎఫ్ నివాళి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** భారత్ - పాకిస్థాన్ మధ్య జరుగుతున్న యుద్ధంలో వీరమరణం పొందిన భారత సైనికుడు మురళి నాయక్ కు మాదిగ ఉద్యోగుల సమాఖ్య (ఎం ఈ ఎఫ్) ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలో నివాళులర్పించారు. స్థానిక టవర్ క్లాక్ వద్ద జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి మాదిగ ఉద్యోగులు నివాళులర్పించారు. జోహార్ మురళి నాయక్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ మాట్లాడుతూ పాక్ ఆక్రమిత కాశ్మీర్ ను భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఎలాగైనా స్వాధీనం చేసుకోవాలని భారతీయులు ఆకాంక్షిస్తున్నారన్నారు. భారతదేశ పౌరుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా పహాల్గంలో నిర్ధాక్షణ్యంగా 26 మందిని కాల్చి చంపిన ఉగ్రవాదుల అంతు చూడాల్సిందే అన్నారు. ఉగ్రవాదానికి ఊతమిచ్చేలా వ్యవహరిస్తున్న పాకిస్తాన్ పాలకులకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. భారతదేశ రక్షణ కోసం కులం, మతం, ప్రాంతం, వర్గం అనే తేడా లేకుండా భారతీయులంతా ఐక్యంగా పోరాడుతామని మురళీ నాయక్ మరణం నిరూపించిందని అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లి తండాకు చెందిన పేద గిరిజన బిడ్డ మురళి నాయక్



కుటుంబానికి మాదిగ ఉద్యోగుల సమాఖ్య తరపున ప్రధాన సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ పి జిల్లా అధ్యక్షులు బండారు కదిరప్ప, ఎంఈఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హనుమంతరావు, ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగభూషణం, ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్, జిల్లా కోశాధికారి దేవరపుల్లన్న, అనంతపురం అర్బన్ అధ్యక్షులు మీసాల నాగభూషణ, రాప్తాడు మండల కన్వీనర్ కిష్టప్ప, మాదిగ యువసేన నాయకులు వెంకటాపురం కిరణ్, సోమలదొడ్డి నాగరాజు, వెంకటాపురం మండల కన్వీనర్ నరసింహులు, రాప్తాడు కన్వీనర్ కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

## వీర జవాన్ మురళి నాయక్ మృతి చాలా బాధాకరం

**- యునైటెడ్ జేఏసీ ఆధ్వర్యంలో నగరంలో ఘన నివాళులు**

**- యునైటెడ్ జేఏసీ ఆధ్వర్యంలో సప్తగిరి సర్కిల్లో ర్యాలీ**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : దేశ సరిహద్దులో పాకిస్తాన్తో జరుగుతున్న యుద్ధంలో వీర మరణం పొందిన వీర జవాన్ మురళి నాయక మృతి చాలా బాధాకరమని యునైటెడ్ జేఏసీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం నగరంలోని ఈద్గా మసీదు నుంచి సప్తగిరి సర్కిల్ వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. మురళి నాయక్ మృతి చాలా బాధాకరమని వారు కన్నీటి పర్యంతమయ్యారు. దేశ సరిహద్దులో ప్రాణాలు కోల్పోయిన ఉమ్మడి జిల్లా వాసి మృతి చెందడం అత్యంత బాధాకరమన్నారు. వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ సందర్భంగా వీర జవాన్ మృతి పట్ల నివాళులు అర్పిస్తూ క్యాండిల్ ర్యాలీ నిర్వహించి ఆయన చిత్రపటంతో ర్యాలీని కొనసాగించారు. జోహార్ మురళి నాయక్ జోహార్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఆయన మృతి చాలా బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ జేఏసీ నాయకులు జాఫర్, మేయర్ వసీం, కాగజ్ ఘర్ రిజ్వాన్, సైఫుల్ల బేగ్, గోల్డ్ భాష, తాజుద్దీన్, కొర్రపాడు హుస్సేన్ పీరా, వలి, షేక్ ఖాజా మైనుద్దీన్, నాగేంద్ర కుమార్, షేక్ జావీద్ యూజేఏసీ నాయకులు పాల్గొన్నారు.



## బోయ, వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని పోస్ట్ కార్డు ఉద్యమం

నల్లమాడ, మేజర్ ఇన్ న్యూస్ :భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ గతంలో ఆంధ్ర ప్రదేశ్ కర్నూలు జిల్లా లో పర్యటనలో భాగంగా బోయ వాల్మీకి కులస్తుల స్థితిగతులు తెలు సుకొని ఎస్టీ జాబి తాలో చేరుస్తానని ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని, వాల్మీకి రాష్ట్ర అధ్యక్షులు బంగారు కృష్ణమూర్తి ఇచ్చిన పిలుపు మేరకు నల్లమాడలో శుక్రవారం వాల్మీకి యూత్ సంఘం రమేష్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డు ఉద్యమం నిర్వహించి పోస్ట్ కార్డుల ద్వారా ప్రధాని నరేంద్ర మోడీకి పంపడం జరుగుతుం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం యూత్ నాయకులు పాల్గొన్నారు.

## వాల్మీకి విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు ప్రధానం

నల్లమాడ, మేజర్ న్యూస్:వాల్మీకి విద్యార్థులకు ప్రతిభ పురస్కారా లను ప్రధానం చేయ నున్నట్లు సత్య సాయి జిల్లా కార్యదర్శి ఈ రాతి నాగరాజు, పోతలయ్యలు తెలిపారు. ఈ ప్రతిభ పురస్కార ప్రధాన కార్యక్రమాలను సత్యసాయి జిల్లా పెనుగొండలో మెట్ట ఆంజనేయస్వామి దేవాలయంలో ఈ కార్యక్రమం నిర్వహిం చినట్లు తెలిపారు. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు 450 మార్కులను ప్రైవేట్ పాఠశాలలో జరిగిన పదవ తరగతి విద్యార్థులకు, ఇంటర్ విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కళాశాల లో అయితే 750 మార్కులు పైన ప్రైవేట్ జూనియర్ కళాశాలలో చదివిన విద్యార్థులకు 850 పైన వచ్చిన వారికి అర్హులన్నారు. సత్య సాయి జిల్లా వాల్మీకి ఉద్యోగసంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిం చినట్లు తెలిపారు.ఈ అవ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9985 22703, 88971711 93 నెంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలన్నారు.

## ప్రపంచ మెట్రాలజీ దినోత్సవాన్ని

# పురస్కరించుకొని అవగాహన సదస్సు నిర్వహణ

**అనంతపురం సిటీ మేజర్ న్యూస్**

**భవిష్యత్తులో మెట్రాలజీ రంగంలో రాబోయే మార్పులు మరియు అవకాశాలు.**

**లీగల్ మెట్రాలజీ శాఖ - అనంతపురం**



ప్రపంచ మెట్రాలజీ దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని, అనంతపురం లోని డీమార్ట్ సూపర్ మార్కెట్ ప్రాంగణంలో, లీగల్ మెట్రాలజీ శాఖ, అనంతపురం వారి ఆధ్వర్యంలో ఒక అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వినియోగదారుల సంఘ ప్రతినిధులు, వ్యాపారులు మరియు సాధారణ ప్రజలు భాగస్వామ్యమయ్యారు. తూనికలు మరియు కొలతల విషయంలో జరుగుతున్న మోసాలు, వాటిపై చట్టపరమైన చర్యలు, మరియు వినియోగదారులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో విస్తృతంగా తెలియజేయబడింది. సదస్సులో భాగంగా, ప్రజలకు అవగాహన కల్పించేందుకు పాంప్లెట్లు పంపిణీ చేయబడి, తగిన నిబంధనలపై చర్చ జరిగింది. ఈ కార్యక్రమం ప్రజల్లో చట్టపరమైన అవగాహనను పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషించింది.

ఈ సదస్సులో, మెట్రాలజీ రంగంలోని నిపుణులు పాల్గొని కొలతల యొక్క ప్రాముఖ్యత, వివిధ రకాల కొలతలు, వాటి యొక్క ఖచ్చితత్వం మరియు వాటిని ఎలా ఉపయోగించాలి అనే విషయాలపై విలువైన సమాచారాన్ని అందించారు. ఆహారం నుండి ఆరోగ్యం వరకు, వాణిజ్యం నుండి పరిశ్రమల వరకు ప్రతి రంగంలోనూ మెట్రాలజీ యొక్క ప్రాముఖ్యతను వారు వివరించారు. సదస్సులో పి. సుధాకర్, ఆసిస్టెంట్ కంట్రోలర్, యం. మహమ్మద్ గౌస్, ఇన్స్పెక్టర్, పి. శ్రీనివాసులు, సీనియర్ టెక్నికల్ ఆసిస్టెంట్, యం. మహమ్మద్, టెక్నికల్ ఆసిస్టెంట్, వినియోగదారుల సంఘ అభ్యర్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## వీర జవాన్ మురళి నాయక్ మృతి బాధాకరం...

**శత్రు పాకిస్తాన్ కు భారత ప్రభుత్వం సరైన జవాబు చెబుతుంది..**

**జనసేన జిల్లా నాయకులు బళ్లారి అనిల్ కుమార్**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** పాకిస్తాన్‌తో జరుగుతున్న యుద్ధంలో ఉమ్మడి అనంతపురం జిల్లా పెనుగొండ నియోజకవర్గం గోరంట్ల మండలం తల్లి తండాకు చెందిన మురళి నాయక్ మృతి చెందడం తీవ్ర బాధాకరమని జనసేన జిల్లా నాయకులు బళ్లారి అనిల్ కుమార్ అన్నారు. మాతృభూమి కోసం ప్రాణాలను అర్పించిన మురళి నాయక్ మృతికి భారత ప్రభుత్వం దీటైన జవాబు చెబుతుందన్నారు. మురళి నాయక్ కుటుంబ సభ్యులకు జనసేన పార్టీ తరపున ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నట్లు బళ్లారి అనిల్ కుమార్ చెప్పారు.

## నేడు మంత్రి సత్య కుమార్ యాదవ్ ధర్మవరం పర్యటన



**ధర్మవరం మేజర్ న్యూస్:** రాష్ట్ర ఆరోగ్య శాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ శనివారం నుంచి రెండు రోజులపాటు ధర్మవరం నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించనున్నారు .శనివారం ఉదయం 6:30 నిమిషాల నుండి ఉదయం 8 గంటల వరకు ధర్మవరంలోని మడుగు తేరు రథోత్సవం కార్యక్రమంలో పాల్గొంటారు. 10:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ప్రజలు అధికారులకు అందుబాటులో ఉంటారు. మధ్యాహ్నం 3:00 గంటలకు దుర్గమ్మ సర్కిల్లో మజ్జిగ పంపిణీ కార్యక్రమం ప్రారంభించి సాయంత్రం 5:00 గంటల వరకు రథోత్సవం కార్యక్రమంలో పాల్గొంటారు. ఆదివారం ఉదయం 10:30 నిమిషాలకు బత్తలపల్లి తాగునీటి సరఫరా కార్యక్రమం లో పాల్గొంటున్నట్లు బిజెపి నాయకులు పేర్కొన్నారు. అనంతరం ఉదయం 11:30 నిమిషాలకు మల్లినేనిపల్లిలోని మున్సిపల్ వాటర్ పంప్ హౌస్ ను సందర్శిస్తారు. మధ్యాహ్నం 12:30 నిమిషాలకి ధర్మవరంలోని కేశవ నగర్ లో శ్రీ అయ్యప్ప స్వామి ఆలయాన్ని సందర్శిస్తారని గురు స్వామి విజయకుమార్ పేర్కొన్నారు. మధ్యాహ్నం 1:00 గంటకు ఇంద్రమ్మ కాలనీలో రోడ్లు %డ% డ్రెయిన్లు, మున్సిపల్ ఓపెన్ సైట్లకు ఫెన్సింగ్, బటర్‌ఫ్లై ఫోటో షూట్ పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభిస్తారు. ఆదివారం మధ్యాహ్నం 3:45 నిమిషాలకు పోతుకుంటలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్ ను ప్రారంభిస్తారు, అలాగే కొత్తగా నిర్మించనున్న పార్క్ కోసం ఏర్పాటుచేసిన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మంత్రి కార్యక్రమాలను విజయవంతం చేయాలని బిజెపి నాయకులు కోరారు.

## మునిసిపల్ హై స్కూల్ పోస్టుల హర్షం.

**-యూటీఎఫ్ కెక్కట్ చేస్తున్న నాయకులు.**




**ధర్మవరం మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్(యూటీఎఫ్) నిరంతర, కృషివల్ల మున్సిపల్ హైస్కూల్లో పోస్టుల మంజూరు కోసం యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం యూటీఈపీ ప్రాంతీయ కార్యాలయంలో నాయకులు కేక్కట్ చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ... యూటీఎఫ్ ఆధ్వర్యంలో కృషి వల్లనేడు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపల్ హైస్కూల్‌లో దాదాపు 1800 పోస్టులు, హైస్కూల్ లో స్కూల్ అసిస్టెంట్లుగా అప్డేట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమలో యూటీఎఫ్ నాయకులు రామకృష్ణ నాయక్, జిల్లా మున్సిపల్ సబ్ కమిటీ కన్వీనర్ బిల్లే రామాంజినేయులు, స్థానిక యూటీఎఫ్ నాయకులు ఆంజనేయులు. లక్ష్మయ్య, అమరానారాయణరెడ్డి, సాయిగణేశ్, రామాంజినేయులు, ఆదిశేషు, హరిశంకర్ పాలొన్నారు.

## సమస్యలు చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లిన బిజెపి అధ్యక్షులు శేఖర్



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఉరవకొండలో జరిగే ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టిలకి జిల్లాలో నెలకొన్న పలు సమస్యలను జిల్లా బీజేపీ అధ్యక్షులు శేఖర్ తీసుకెళ్లారు. ఊరవకొండ పర్యటన కోసం విచ్చేసిన అయనను పుట్టపర్తి ఎయిర్పోర్ట్ లో కలిసిన శ్రీ సత్యసాయి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్ స్వాగతం పలుకుతూ వారితో మాట్లాడుతూ జిల్లా సమస్యలు వివరంచారు. అదేవిధంగా గోరంట్ల మండలానికి మీరు రావాలని విజ్ఞప్తి చేయాగ దానికి సానుకూలంగా స్పందించి సందర్భం చూసుకొని వస్తాను అని చెప్పడం జరిగింది.

## శేషవాహనంపై ఊరేగిన శ్రీలక్ష్మీచెన్నకేశవుడు



**ధర్మవరం మేజర్ న్యూస్:** చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా 6 వ శుక్రవారం సాయంత్రం 3గంటలకు చెన్నకేశవస్వామిని ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి శేషవాహనంపై ఊరేగించారు. పట్టణ పురవీధుల్లో ఉదయం ప్రత్యేకంగా అలంకరించబడిన చెన్నకేశవస్వామి ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. ఈ ఊరేగింపులో చెన్నకేశవునికి అడుగడుగునా పూజలు చల్లించి తమ మొక్కులను భక్తులు తీర్చుకున్నారు. రాత్రి 7గంటలకుగజవాహనంపై స్వామివారిని ఊరేగించారు. అన్నమయ్య సేవా మండలి అధ్యక్షుడు పొరాళ్లపుల్లయ్య శిష్యబృందం అన్నమయ్య నగరసంకీర్తనలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అడహక్ కమిటి చైర్మన్ చెన్నంశెట్టిజగదీశ్, ఈఓవెంకటేశ్వర్లు, అర్చకులు కొనేరాచార్యులు, భానుప్రకాశ్, కొనసాగుతున్నారు. శని వారంఉదయం మడుగుతేరు, సాయంత్రం 5గంటలకు రథోత్సవాన్ని నిర్వహించనున్నట్టు ఆలయ ఈఓతెలిపారు.